# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

తిరుపతి
సోమవారం
25-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 262
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, సోమవారం, తిథి : దశమి ఉ.07.56 వరకు, నక్షత్రం: ఉత్తరాషాఢ, ఉ:11.55 వరకు, వర్జ్యం: సా.03.32-05.00 వరకు, దుర్ముహూర్తం: మ.12.31-01.19 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.08 వరకు


## ప్రపంచ వాణిజ్యానికి అది ఆధారంగా నిలుస్తుంది



ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ కారిడార్ ప్రపంచ వాణిజ్యానికి కీలకం

'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భారత్‌లో ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి

దేశవ్యాప్తంగా 'శ్రమదాన్'.. స్వచ్ఛత కోసం మోదీ పిలుపు

హైదరాబాద్ బాలికను ప్రశంసించిన ప్రధాని

మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ ప్రసంగం

5



## సరిహద్దులో కంచె..

మయన్మార్ సరిహద్దు వెంబడి భద్రతపై దృష్టి

అక్రమ వలసలు అధికంగా ఉన్న చోట్ల మాత్రం కంచె వేసుకునే వెసులుబాటు

భారత్-మయన్మార్ సరిహద్దు రక్షణ కోసం.. కొత్తగా 70కి.మీ మేర కంచె నిర్మాణానికి ప్రణాళిక

మణిపూర్ సీఎం బీరేన్ సింగ్

5



## బీజేపీకి సర్‌ప్రైజ్!

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కే మొగ్గు..

తెలంగాణలో విజయావకాశాలు

కర్ణాటక ఎన్నికల్లో ముఖ్యమైన గుణపాఠాన్ని నేర్చుకున్నాం

ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం: రాహుల్ గాంధీ

2



## గుజరాత్‌లో కూలిన వంతెన

సురేంద్రనగర్ జిల్లాలో ఘోరం

వాహనాలతో పాటు ప్రయాణికులు నదిలో

10 మంది గల్లంతు..

ఇందులో నలుగురిని సురక్షితంగా రక్షించగా.. మిగిలిన ఆరుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి

5

### మంచిమాట

మెదడుకు శిక్షణ ఇస్తే చాలదు, హృదయాన్ని సున్నితం చేయాలి, ఆత్మకు క్రమశిక్షణ ఇవ్వాలి, అప్పుడే అది సమగ్ర విద్య అవుతుంది.

శుభోదయం

# దేశవ్యాప్తంగా 9 వందే భారత్ రైళ్లు పట్టాలెక్కాయి



పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత విశ్వసనీయ నేస్తం భారతీయ రైల్వే

మన రైళ్లలో ఒకరోజులో ప్రయాణించేవారి సంఖ్య ఎన్నో దేశాల జనాభాకంటే ఎక్కువ

ఏ రాష్ట్రాన్నీ విస్మరించకుండా అందరితో కలిసి అందరి అభివృద్ధికి పాటుపడాలనేదే మా విధానం: ప్రధాని



ప్రజల ఆకాంక్షలే ఎజెండా.. ఆ దిశగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరుస్తున్నాం

వందేభారత్ రైళ్ల ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని

ఒకేసారి 9 సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌లకు పచ్చజెండా

మోదీ ప్రధాని అయ్యాకే రైల్వేశాఖ నూతన శకం

ఐటీ ఉద్యోగులకు ఈ రైలు చాలా సౌకర్యవంతం

వచ్చే నెల 1న మహబూబ్ నగర్, 3న నిజామాబాద్ జిల్లాల్లో ప్రధాని పర్యటన

తెలంగాణలో కొత్త రైల్వే ప్రోజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారు: మంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ/అమరావతి/హైదరాబాద్, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :**

దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను భారీస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 11 రాష్ట్రాల మధ్య వేర్వేరు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశాలను కలిపే తొమ్మిది వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆదివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండాఊపి ప్రారంభించి, ప్రసంగించారు. రైల్వేల ఆధునికీకరణపై మునుపటి ప్రభుత్వాలు తగినంత దృష్టి సారించలేదని, తాము చేపట్టిన చర్యల ద్వారా దేశంలో అన్ని ప్రాంతాలనూ వందేభారత్లు అనుసంధానం చేసేరోజు ఎంతో దూరంలో లేదని మోదీ చెప్పారు. ఇవి అమిత ప్రజాదరణ పొందుతున్నాయని, ఇప్పటికే 25 రైళ్లలో 1.11 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. 'పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత విశ్వసనీయ ..మిగతా 5లో

### కొత్త వందేభారత్ రైళ్ల రూట్లు ఇవే:

- ఉదయపూర్ - జైపూర్
- తిరునెల్వేలి-మధురై - చెన్నై
- హైదరాబాద్ - బెంగళూరు
- విజయవాడ - చెన్నై (రేణిగుంట మీదుగా)
- పాట్నా - హౌరా
- కాసరగోడ్ - తిరువనంతపురం
- రూర్కెలా - భువనేశ్వర్ - పూరి
- రాంచీ - హౌరా
- జామ్‌నగర్-అహ్మదాబాద్




# రిమాండ్ పొడగింపు

ముగిసిన చంద్రబాబు రెండు రోజుల సీఐడీ కస్టడీ..

చంద్రబాబు రిమాండ్ పొడిగించాలని సీఐడీ అధికారులు కోరగా.. అక్టోబరు 5వరకు పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ

11 రోజుల పాటు పొడిగిస్తున్నట్టుగా ఎసిబి కోర్టు వెల్లడి

విచారణకు ముందు, విచారణ తర్వాత చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించాలి: సిఐడి

రెండవ రోజు 70 ప్రశ్నలు అడిగినట్టుగా సమాచారం

సీఐడీ తరపున వివేకానంద, చంద్రబాబు తరపున పోసాని వెంకటేశ్వర్లు వాదనలు

నేటికి కేసు విచారణ వాయిదా

### వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరు..

విచారణ సందర్భంగా సీఐడీ అధికారులు ఏమైనా ఇబ్బంది పెట్టారా? థర్డ్ డిగ్రీ ప్రయోగించారా? ఏమైనా అసౌకర్యం కలిగిందా? వైద్య పరీక్షలు చేయించారా? అని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి.. చంద్రబాబును ప్రశ్నించారు. విచారణలో అధికారులు ఇబ్బంది పెట్టలేదని చంద్రబాబు జడ్జికి చెప్పారు. సీఐడీ విచారణలో ఏ అంశాలు తేలాయో వివరాలు ఇవ్వగలరా అని చంద్రబాబు కోర్టును కోరారు. విచారణలో తేలిన విషయాలు బయటపెట్టకూడదని జడ్జి తెలిపారు. కేసుకు సంబంధించి సీఐడీ అధికారులు దాఖలు చేసిన 500 పేజీల కాపీలను మీ న్యాయవాది ద్వారా పంపిస్తాం తీసుకోవాలని చంద్రబాబుకు తెలిపారు. బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ..

వివరాలు.. 2లో

## కేసులకు భయపడం



క్రియాశీలక కార్యకర్తలే జనసేనకు బలం

కోట్లు కొల్లగొట్టే నాయకులు లేకపోవడం మా పార్టీ చేసుకున్న అదృష్టం

ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతాం

దెబ్బతిన్న వారిని తొక్కుకుంటూ పైకి రావాలన్న నీచరాజకీయం జనసేన చేయదు

ఒక్కో క్రియాశీలక సభ్యుడు పది మంది తటస్థ ఓటర్లను ప్రభావితం చేయాలి

ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం అనంతరం మీడియాతో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

వివరాలు.. 4లో



## చంద్రప్రభ వాహనంపై ఊరేగిన స్వామివారు

2

# బీజేపీకి సర్‌ప్రైజ్!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : త్వరలో జరగబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ప్రతిపక్షాలు కలిసి కట్టుగా పనిచేస్తున్నాయని, ఈ ఫలితాలు బీజేపీని ఆశ్చర్యానికి గురిచేయనున్నాయని వ్యాఖ్యానించారు. అదేవిధంగా కర్ణాటకలో తాము నేర్చుకున్న పలు ముఖ్య విషయాలు దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ అధికారాన్ని కైవసం విషయం తెలిసిందే. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆదివారం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో ఖచ్చితంగా విజయం సాధిస్తామని పేర్కొన్నారు. రాజస్థాన్లో విజయానికి దగ్గరల్లో ఉన్నామని.. అక్కడ కూడా గెలుస్తామని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయం బీజేపీకి కూడా తెలుసని.. కానీ బయటకు చెప్పడం లేదని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ రాష్ట్రంలోనూ గెలవకపోవడం అనే ప్రశ్నే లేదని తేల్చి చెప్పారు.

కర్ణాటక ఎన్నికల్లో తాము ముఖ్యమైన గుణపాఠాన్ని నేర్చుకున్నామని రాహుల్ గాంధీ తెలిపారు. బీజేపీ.. ఎన్నికల్లో ప్రతిపక్షాల వాదనను ప్రజలకు చేరకుండా దృష్టి మరల్చే కార్యక్రమాలు చేస్తుందని ఆరోపించారు. అందుకే కర్ణాటకలో బీజేపీ అంచనాలను దాటి పోరాడి గెలిచామని పేర్కొన్నారు.

బీజేపీ ఎంపీ రమేష్ బిధూరి ఇటీవల బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై మతపరమైన దూషణలను ప్రస్తావిస్తూ..రమేష్ బిధూరి, నిషికాంత్ దూబే వాంటి నేతలు విద్వేషాలను రెచ్చగొట్టి కుల గణన అంశాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కులగణన దేశ ప్రజలకు అవసరమైన ప్రాథమిక విషయమని, దీనిని బీజేపీ కోరుకోవడం లేదని విమర్శించారు. కాగా ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, రాజస్థాన్, తెలంగాణతోపాటు మిజోరం రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# చంద్రప్రభ వాహనంపై ఉరేగిన స్వామివారు



- స్వామి వారికి భక్తులు కర్పూర నీరాజనాలు
- ఉదయం సూర్యప్రభ వాహనంపై శ్రీవారి దర్శనం..
- తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుమల, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఏడో రోజు ఆదివారం సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై కొలువుదీరి శ్రీ మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రప్రభ వాహనంపై మాడ వీధుల్లో విహరిస్తూ శ్రీదేవి భూదేవి సమేతుడైన మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మాడవీధుల్లో అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ వాహన సేవలో కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. ఉదయం సూర్యప్రభ వాహనంపై భక్తులకు మలయప్ప స్వామి దర్శనం ఇచ్చారు. పరిమళ భరిత పూలమాలలు, విశేష ఆభరణాలతో అలంకృతులైన స్వామి వారు నాలుగు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు అభయప్రదానం చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు, కోలాటాలు, డప్పు నృత్యాలు, సంప్రదాయ వేష ధారణలతో వాహన సేవ ముందు ఆకట్టుకున్నాయి.

**సూర్యప్రభ వాహనంపై శ్రీవారి దర్శనం..**

తిరుమలలో వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. తిరుమలలో



ఏడో రోజు ఆదివారం శ్రీవారు సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు. శ్రీ మలయప్పస్వామివారు సూర్యమండల మధ్యస్థుడై హిరణ్మయ స్వరూపుడిగా రామకృష్ణ గోవింద అలంకారంలో భక్తులను కటాక్షించారు. శ్రీ మలయప్పస్వామివారు శంఖు చక్రాలు, కత్తి, విల్లు, బాణం, వరద హస్తంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్యప్రభ వాహనంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు పాల్గొన్నారు. ఇక, స్వామి వారికి భక్తులు కర్పూర నీరాజనాలు పడుతున్నారు.

**సూర్యప్రభ వాహనం - ఆయురారోగ్యప్రాప్తి**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.



కాగా, ఉదయం 8 నుండి 10 గంటల వరకు సూర్యప్రభ వాహనంపై శ్రీవారు దర్శనం ఇచ్చారు. ఇక, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు శ్రీవారి ఆలయంలో స్నపన తిరుమంజనం జరిగింది.

మరోవైపు.. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి దర్శనానికి కంపార్టుమెంట్లన్ని నిండి వెలుపల క్యూలైన్లో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజు శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 74,884గా ఉంది. నిన్న హుండీ ఆదాయం 2.70 కోట్లుగా ఉంది. ఇక, 32,213 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# రిమాండ్ పొడిగింపు

విజయవాడ, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబు రిమాండ్‌ను అక్టోబర్ 5వ తేదీ వరకు పొడిగిస్తూ ఆదివారం ఎసిబి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు రిమాండ్ ఆదివారంతో ముగిసింది. దీంతో చంద్రబాబు రిమాండ్‌ను ఈ ఏడాది అక్టోబర్ 5వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టుగా ఎసిబి కోర్టు న్యాయమూర్తి ఆదివారం వెల్లడించారు. ఆదివారం సాయంత్రం సిఐడి కస్టడీ పూర్తి కాగానే ఎసిబి కోర్టు జడ్జి ముందు చంద్రబాబును వర్చువల్‌గా జైలు అధికారులు హాజరు పర్చారు. చంద్రబాబు కస్టడీకి ఇవ్వాలని సిఐడి తరపు న్యాయవాదులు కోరారు. సిఐడి న్యాయవాదులు కస్టడీ కోరుతూ మెమో దాఖలు చేయడంపై చంద్రబాబు తరపు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారంతో రిమాండ్ ముగియడంతో చంద్రబాబు రిమాండ్‌ను మరో 11 రోజుల పాటు పొడిగిస్తున్నట్టుగా ఎసిబి కోర్టు వెల్లడించింది. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు రెండ్రోజుల సిఐడి కస్టడీ ఆదివారం సాయంత్రంతో ముగిసింది. దీంతో ఈ నెల 23, 24 తేదీల్లో సిఐడి అధికారులు ఎపి స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును విచారించారు. ఈ నెల 23న ఏడు గంటల పాటు చంద్రబాబును విచారించారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు బాబును విచారించారు. శనివారం ఏడు గంటల పాటు 50 ప్రశ్నలు అడిగారు. ఆదివారం మరో 70 ప్రశ్నలు అడిగినట్టుగా సమాచారం. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో సిఐడి అధికారులు తాము సేకరించిన డాక్యుమెంట్ల ఆధారంగా చంద్రబాబునుంచి రెండ్రోజుల పాటు సమాచారం సేకరించారు. షెల్ కంపెనీలకు నిధుల విషయమై కూడ సిఐడి అధికారులు చంద్రబాబును ప్రశ్నించినట్టుగా తెలుస్తుంది. సిఐడి డిఎస్పీ ధనుంజయ్ నేతృత్వంలో సిఐడి అధికారులు చంద్రబాబును రెండు రోజుల పాటు విచారించారు. చంద్రబాబు విచారణను సిఐడి అధికారులు వీడియో తీయించారు. సిఐడి విచారణకు ముందు, విచారణ తర్వాత చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సిఐడి అధికారులను ఎసిబి కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు సిఐడి అధికారులు విచారించారు. ఆదివారం విచారణ పూర్తైన తర్వాత చంద్రబాబును ఎసిబి కోర్టు ముందు వర్చువల్ గా హాజరు పర్చారు. ఇదిలా ఉంటే చంద్రబాబును మరో మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ దాఖలు చేసే యోచనలో ఉందని సమాచారం. ఈ నెల 9వ తేదీన చంద్రబాబును ఎపి స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో సిఐడి అధికారులు అరెస్ట్ చేశారు. ఈ నెల 22వ తేదీతో రిమాండ్ పూర్తైంది. అయితే ఈ నెల 22న రిమాండ్‌ను రెండు రోజుల పాటు ఎసిబి కోర్టు పొడిగించింది. 30 అంశాలపై చంద్రబాబును సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఎపి స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏం జరిగిందనే విషయమై బాబు నుండి రాబట్టేందుకు సిఐడి అధికారులు యత్నించారు.

# మర్చిపోయావా మోత్కుపల్లి ?..



- అప్పుడు చంద్రబాబుని ఏమన్నావో గుర్తు తెచ్చుకో!
- ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

విజయవాడ, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అవినీతిపరుడంటూ గతంలో అనేక ఆరోపణలు చేసిన తెలంగాణ నేత మోత్కుపల్లి నర్సింహులు.. ఇప్పుడు ఉన్నట్టుండి బాబుపై ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తుండడంపై ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి నిప్పులు చెరిగారు.ఒకప్పుడు ఎన్టీఆర్ని చంపించింది చంద్రబాబు నాయుడేనని మాట్లాడిన మోత్కుపల్లి ఇప్పుడు డబ్బు, ప్యాకేజీ కోసం చంద్రబాబుని పొగుడుతున్నారని విమర్శలు గుప్పించారు. అవినీతి చేసి అరెస్టైన చంద్రబాబుకు మద్దతుగా దీక్షకు దిగిన మోత్కుపల్లిపై డిప్యూటీ సీఎం నారాయణస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ''చంద్రబాబు నాయుడు పెద్ద అవినీతి పరుడని, నయవంచకుడని గతంలో విమ్మర్శలు చేసిన మోత్కుపల్లి ఇప్పుడు ఆయనేదో నీతిపరుడన్నట్లు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒకప్పుడు ఎన్టీఆర్ని చంపించింది చంద్రబాబు నాయుడేనని మాట్లాడిన మోత్కుపల్లి.. ఇప్పుడు డబ్బు, ప్యాకేజీ కోసం చంద్రబాబుని పొగుడుతున్నాడన్నారు. ఇష్టమొచ్చిన వ్యాఖ్యలు చేస్తూ నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించం అని మోత్కుపల్లిని వారించారాయన. అసలు అవినీతిని కనిపెట్టిందే చంద్రబాబు నాయుడని.. స్కిల్ స్కామ్లో కోట్లు కొల్లగొట్టాడని ఈరోజు ఆయన పాపం పండి కటకటాల పాలయ్యాడని అన్నారు. ఇక బీజేపీ నేత పురందేశ్వరి బీజేపీ అధ్యక్షురాలిలా కాకుండా టీడీపీ అధ్యక్షురాలిలా వ్యవహరిస్తోందని, ఆరోజు డబ్బు కోసం, పదవి కోసం ఆశపడి పురందేశ్వరి ఎన్టీఆర్కి వెన్నుపోటు పొడిచిందని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనే చంద్రబాబు అవినీతిపరుడని చెబుతుంటే.. పురందేశ్వరి మాత్రం ఆయనేదో సత్యహరిశ్చంద్రుడన్నట్టు మద్దతిస్తున్నారన్నారు. మద్యం షాపుల్లో నగదు, ఆన్లైన్ పేమెంట్లు రెండూ తీసుకుంటున్నారని.. పురందేశ్వరి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని హెచ్చరిస్తూనే ఆమె ఏమైనా ఆడిటరా..? అని చురకలంటించారు.




- ఆంక్షలు దాటి.. ఆకాంక్ష చాటి
- ఎట్టకేలకు రాజమహేంద్రవరం చేరిన హైదరాబాద్ ఐటీ ఉద్యోగులు
- మీ కుటుంబం వెంటే ఉంటాం.. బ్రాహ్మణికి భరోసా
- చంద్రబాబు దయవల్లే.. మేము ఈ స్థాయిలో ఉన్నాం
- మా రాష్ట్రానికి మమ్మల్నే రానీయడం లేదు.. ఇదెక్కడి న్యాయం?
- అడుగడుగునా పోలీసుల అడ్డంకులపై నిరసన

కాకినాడ/రాజమహేంద్రవరం/అమరావతి, సెప్టెంబర్ 24 (మనం న్యూస్): తెలంగాణ నుంచి ఆంధ్రాలోకి అడుగుపెట్టే చోట సరిహద్దుల్లో వందల కొద్దీ పోలీసు బలగాలు.. పుట్టి పెరిగిన జన్మభూమికి వస్తున్న వారికి అడుగడుగునా ఆంక్షలు.. ఎందుకు.. ఎక్కడికి వెళ్తున్నారంటూ ప్రశ్నల పరంపర.. ఫోన్లనూ వదలకుండా వాట్సప్ చాటింగ్లను పరిశీలించడం.. ఇవీ హైదరాబాద్లోని ఐటీ ఉద్యోగులకు ఏపీ సరిహద్దులో పోలీసులనుంచి ఎదురైన అడ్డంకులు.. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ, రాజమహేంద్రవరంలో ఉన్న నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలకు సంఘీభావం తెలిపేందుకు హైదరాబాద్ నుంచి ఐటీ ఉద్యోగులు ఆదివారం తలపెట్టిన 'కారులో సంఘీభావ యాత్ర'కు ఏపీ పోలీసులు పలుచోట్ల ఆటంకాలు సృష్టించారు. వాటన్నింటినీ అధిగమించి రాజమహేంద్రవరం చేరుకున్న ఐటీ ఉద్యోగులు బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు వల్లే తాము



ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందామని.. మీ వెంటే నిలుస్తామని భరోసానిచ్చారు.

హైదరాబాద్ నుంచి ఏపీ సరిహద్దులోకి చేరగానే ఐటీ ఉద్యోగులకు పోలీసుల అడ్డంకులు మొదలయ్యాయి. వారు తలపెట్టిన కారు ర్యాలీని అడ్డుకునేందుకు ఎన్టీఆర్ కమిషనరేట్ పోలీసులు అత్యుత్సాహం చూపారు. దీంతో ఐటీ ఉద్యోగులతోపాటు సామాన్యులు అష్టకష్టాల పాలయ్యారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో తనిఖీల పేరుతో నియంత్రించడం విమర్శలపాలైంది. జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లిలో ఉద్రిక్త వాతావరణం కనిపించింది. కార్ల ర్యాలీకి అనుమతి లేదని, అందులో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి వద్ద పోలీసులు శనివారం రాత్రి నుంచే చెక్పోస్టు ఏర్పాటుచేశారు. వందల సంఖ్యలో బలగాలను మోహరించారు. కరోనా సమయంలో రాష్ట్రాల సరిహద్దుల్లో పెట్టిన ఆంక్షలను ఇది తలపించింది.

**తనిఖీల పేరుతో సతాయింపు**

ఐటీ ఉద్యోగులు హైదరాబాద్ నుంచి కార్లలో ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకే బయలుదేరనున్నారనే సమాచారంతో ఏపీ పోలీసులు తెలంగాణ ప్రాంతం నుంచే మకాం వేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వెంట హైదరాబాద్ పరిసరాల్లో, అవుటర్ రింగు రోడ్డు, యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ప్లాజా వద్ద ఏపీకి చెందిన వివిధ విభాగాల పోలీసులు కాపు కాశారు. ఐటీ ఉద్యోగులని తేలితే ఏపీ-తెలంగాణ సరిహద్దులో పికెట్ నిర్వహిస్తున్న తమ పోలీసులను అప్రమత్తం చేశారు. పంతంగి టోల్ప్లాజా నుంచి తెల్లవారుజామున ఎన్ని కార్లు వెళ్లాయని టోల్ప్లాజా సిబ్బందిని ఏపీ పోలీసులు అడిగి తెలుసుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని వారు స్పష్టం చేయడంతోపాటు ఆంక్షలు విధించడంతో ఐటీ ఉద్యోగులు విడివిడిగా వెళ్లారు.

**అడుగడుగునా గస్తీ**

ఏపీలోకి ప్రవేశించగానే కార్లలో యువత కనిపిస్తే పూర్తి వివరాలు తెలుసుకుని వదిలారు. కొందరి ఫోన్లను పరిశీలించారు. ఐటీ ఉద్యోగులు విడతలవారీగా వస్తున్నారన్న అనుమానంతో పలు వాహనాలను పక్కన పెట్టించారు. అందులో ఉన్న మహిళలను ప్రశ్నించేందుకు మహిళా పోలీసులను పురమాయించారు. ఆదివారం కావడంతో సాధారణంగా వ్యక్తిగత పనులపై వెళ్లేవారికీ అవస్థలు తప్పలేదు. తమ ప్రయాణ అవసరాలను నిరూపించుకునేందుకు వారు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం చెక్పోస్టు సెంటర్ వద్ద, నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ప్లాజా వద్ద, దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద, కొవ్వూరు టోల్‌గేట్ వద్ద పోలీసులు తనిఖీ చేశారు. కార్లలో వెళుతున్న వారి వాహన, ఫోన్నంబర్లు, వ్యక్తిగత వివరాలు నమోదు చేసుకున్నారు. రాజమహేంద్రవరం ఎందుకు వెళుతున్నారో కారణం తెలుసుకున్నారు. రాజమహేంద్రవరంలో చంద్రబాబు కుటుంబం బస చేస్తున్న ప్రాంతంతోపాటు నగరం, గ్రామీణ పరిధిల్లో 34 పికెట్లు ఏర్పాటు చేశారు. జైలు నుంచి శిబిరానికి వచ్చే దారిలో మూడుచోట్ల పికెట్లు పెట్టారు. రాజమహేంద్రవరం వెళుతున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, తెదేపా నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, బుచ్చిరాంప్రసాద్, శ్రీరాంప్రసాద్ను నల్లజర్ల టోల్గేట్ వద్ద పోలీసులు అడ్డగించారు. ఆనందబాబు వాగ్వాదానికి దిగడంతో అనుమతించారు. వారు భువనేశ్వరి, బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపారు. కార్ల ర్యాలీని అడ్డుకోవడం రాక్షసత్వమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటనలో మండిపడ్డారు.

ర్యాలీకి తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి తన పిల్లలతో కలిసి మద్దతు తెలిపారు. 'ఐ యామ్ విత్ సీబీఎన్'; 'ఈ పోరాటంలో మేమంతా మీ వెంటే'; 'బాబుతో నేను'; 'సేవ్ డెమోక్రసీ, సేవ్ ఏపీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

# ప్రజల సంక్షేమం కోసం సమిష్టి కృషి

- టిడిపితో పొత్తును ప్రకటించిన జనసేన
- నారా బ్రాహ్మణిని కలిసిన జనసేన నేతలు
- తెలుగు రాష్ట్రాల్లో టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన



అమరావతి: చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తెలుగు దేశం పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అధికార వైఎస్ఆర్సీపీ, సీఎం జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ విమర్శలు గుప్పిస్తోందని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడి నయాంను జైల్లో పెట్టారని ఆరోపించారు. తెలుగు రాష్ట్రాల్లో టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జనసేన నేతలు నారా బ్రాహ్మణి భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం సమిష్టి కృషిని నొక్కి చెబుతూ టిడిపితో పొత్తును ప్రకటించారు. నారా లోకేష్ భార్య, చంద్రబాబు నాయుడు కోడలు అయిన నారా బ్రాహ్మణి ప్రస్తుతం రాజమహేంద్రవరంలో నివాసం ఉంటున్నారు. ఆదివారం బ్రాహ్మణితో జనసేన నేతలు కందుల దుర్గేష్, బాలకృష్ణ, శశిధర్, చంద్రశేఖర్, తదితరులు సమావేశమయ్యారు. చర్చలు ప్రధానంగా కొనసాగుతున్న పరిణామాలు, చర్యలపై దృష్టి సారించాయి. ఈ భేటీ అనంతరం వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపితో కలిసి పని చేస్తామని జనసేన నేతలు ప్రకటించారు. చంద్రబాబు నాయుడు నిర్బంధంలో జనసేన, టిడిపిలు జతకట్టేందుకు సిద్ధమవుతున్నాయి. తన మామ చంద్రబాబు జైలులో, ఆమె భర్త లోకేష్ ఢిల్లీలో బిజీగా ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాలలో బ్రాహ్మణి చురుకుగా పాల్గొంటున్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుపై వైసిపి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించిన ఆమె పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారు. బ్రాహ్మణి తన భర్త లోకేష్, తండ్రి బాలకృష్ణతో పార్టీ ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు గురించి తరచుగా సంప్రదిస్తుంటారు.

# శోభాయమానంగా స్నపన తిరుమంజనం

తిరుమల,సెప్టెంబర్ 24, మనం న్యూస్: రంగురంగుల గాజులు, ఆప్రికాట్ ఫలాలు, వట్టివేరు, కురువేరు, రోజామాలలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి మూడు గంటల వరకు అర్చకస్వాములు వేద మంత్రోచ్చారణ మధ్య స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్ద జీయ్యంగార్, తిరుమల చిన్న జీయ్యంగార్లు పఠించారు. ఈ వేడుకలో రంగురాళ్లతో కూడిన గాజుల మాలలు, ఆప్రికాట్ మాలలు, వట్టివేరుమాలలు, కురువేరుమాలలు, రంగురంగుల రోజామాలలు, పసుపు రోజామాలలు, మిక్స్డ్ డ్రైఫ్రూట్స్ మాలలు, తెలుపు ముత్యాల మాలలు, కిరీటాలు, తులసి మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. టీటీడీ గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేశారు. తమిళనాడులోని తిరుపూర్ కు చెందిన రాజేందర్ ఈ మాలలను విరాళంగా అందించారు. అదేవిధంగా, హైదరాబాదుకు శ్రీ శ్రీహరి, శ్రీ శ్రీధర్, శ్రీ శ్రీనివాస్ విరాళంతో రంగనాయకుల మండపంలో సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్లతో విశేషంగా అలంకరించారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం

- బాబుతో నేను అని గొంతెత్తి చాటుదాం
- సైకో క్రిమినల్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపుతాం
- కొత్తపేటలో ఉన్న పెద్ద మసీదు వద్ద బాబుతో నేను పత్రాలను మైనారిటీలకు పంపిణీ కార్యక్రమం
- కుప్పం నియోజకవర్గ పరిశీలికులు పరిశీలకులు. గాజుల ఖాదర్ బాషా



కుప్పం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : సైకో క్రిమినల్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపాలని కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.ఆదివారం నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ ఆధ్వర్యంలో బాబుతో నేను పాంప్లెట్స్ ను ముస్లింలకు ఇచ్చి దీనిని ప్రతి ఒక్కరూ చదవాలని చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని అన్యాయంగా కేసు పెట్టి జైలుకు పంపారని ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలని చంద్రబాబు చేసిన తప్పేంటి నైపుణ్య శిక్షణ కేంద్రాలలో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా కుటుంబం కన్నా ప్రజల ముఖ్యమని పగలు రాత్రి కష్టపడటం తప్ప అని పేర్కొన్నారు ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలంటే మేధావులు అందరూ ముస్లిం సోదరులందరూ తమ గళం వినిపించాలని కోరారు సైకో క్రిమినల్ లాగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని మీ అందరి చల్లటి దీవెనలు చంద్రబాబును గారి కావాలని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు గారితోనే సాధ్యమని జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం ఇప్పటికే దారిద్రరేఖన ఉన్నదని అప్పుల రాష్ట్రంగా చేసేసారని ప్రతి ఒక్కరి తలపై రెండు లక్షల పదహారు వేల అప్పు ఉన్నదని పేద ప్రజల కష్టముతో తన ఖజానా నింపుకొని మచ్చలేని నాయకుడిపై తప్పుడు కేసులు పెట్టడం జగన్మోహన్ రెడ్డి గారి దుర్మార్గపు చర్యకు నిదర్శనం అన్నారు అనంతరం మైనార్టీలందరికీ కూడా బాబుతో నేను అనే కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు అస్లాం ఇమ్రాన్ ఇస్మాయిల్ మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లపై సమగ్ర విచారణ జరిపి వాటిని వెంటనే తొలగించాలి

- టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్




తిరుపతి, సెప్టెంబర్ 24, మనం న్యూస్: తిరుపతి జిల్లాలోని ప్రధాన పట్టణాలలో ఉన్న దొంగ ఓట్ల పై సమగ్ర విచారణ జరిపి వెంటనే వాటిని తొలగించాలని టిడిపి పార్లమెంట్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో ఆదివారం మీడియా ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు చేజర్ల మనోహర్ ఆచారి, యశ్వంత్ రెడ్డి మునిరామయ్య, రాజయ్య శ్యామ్ భోలో హరినాథ్, వేణుగోపాల్ నాయుడు తదితరులతో కలిసి నరసింహా యాదవ్ మాట్లాడుతూ. జిల్లాలోని పట్టణాలైనా తిరుపతి, చంద్రగిరి, గూడూరు , సూళ్లూరుపేట తదితర ప్రాంతాలలో భారీగా దొంగ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఏడాది కాలంలో యూత్ నమోదు చేసుకున్న దాదాపు 30 వేల ఓట్లలో 10 శాతం మాత్రమే నిజమైన ఓటర్లని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం నుంచి పోస్ట్ ఆఫీస్ వారిదిగా ఓటు కార్డులను అప్లై చేసుకున్న సంబంధిత ఓటర్ల ఇంటికి పంపారని తెలిపారు. ఇందులో జెన్యూన్ గా ఉన్న వారికి మాత్రమే ఓటు కార్డులు అందిందన్నారు. దొంగ ఓటర్ల పేర్లతో సృష్టించిన ఓటర్లు ఆయా అడ్రస్లలో ఉండరు , గనుక అవి తిరిగి రిటర్న్ వచ్చాయని తెలియజేశారు. రిటర్న్ వచ్చిన ఓటర్ల కార్డులను మరల వైసిపి నేతల ఇంటికి చేరుస్తున్నారని సమాచారం ఉంది కావున వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మరో ఐదు మాసాలలో దిగిపోతున్న వైకాపా మరోసారి పాలనలోకి రావాలని ఈ దొంగ ఓట్ల వెనుక సూత్రధారిగా ఉందని ఆరోపణ చేశారు

# బాబు హయాంలోనే ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

- జిల్లా కార్యదర్శి హైదర్ వల్లి



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 24, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదరించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆ పార్టీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ కార్యదర్శి హైదరవల్లి పేర్కొన్నారు. ఆదివారం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తలపెట్టిన నిరసనల దీక్షలో ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాముస్లిం మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి హైదరవల్లి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు చర్యే నని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. నారా చంద్రబాబు నాయుడుకు త్వరలోనే బెయిల్ మంజూరు చేయాలని,లేకుంటే రాష్ట్రమంతా ఉద్యమ పోరాటాలు ఆగవన్నారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగాఅన్ని పార్టీల నాయకులుతో కలిసి పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గంలో సాహసోపేతంగా నిరసనల దీక్షలతో ముక్తకంఠంగా ఖండిస్తున్నట్లు అని తెలిపారు. బాబు తోనే మేము సైతం అంటూ ముస్లిం మైనారిటీ సోదరులు జయహో చంద్రన్న జయహో అంటూ నినాదాలను పలికారు.

## వినాయక నిమజ్జనంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అమ్ము



సోమల, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : పుంగనూరులో నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ అమ్ము పాల్గొన్నారు. స్థానిక పోలీస్ వీధిలో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమను ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి అమ్ముతో పాటు కౌన్సిలర్ షాజీదా, వైసీపీ యువ నాయకుడు రాజేష్ హాజరయ్యారు. వినాయక కమిటీ బృందం సభ్యులను వీరికి శాలువా కప్పి తీర్థ, ప్రసాదాలు అందజేసి సన్మానించారు.

## చంద్రగిరిలో బీసీల రిలే నిరాహార దీక్ష



తిరుపతి, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు చంద్రగిరి నియోజకవర్గంలో 14వ రోజున పులివర్తి నాని ఆధ్వర్యంలో బీసీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు చంద్రగిరి బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాలముంతల సుబ్బు యాదవ్, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన బోయకొండ



సోమల, సెప్టెంబరు 24, మనం న్యూస్ : రెండు నెలలుగా భక్తులు లేక వెలవెల పోయిన బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం, అధిక శ్రావణ మాసం, వినాయక చవితి పండుగ ముగియడంతో ఆదివారం కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది గా వచ్చిన భక్తులతో కొండ నిండిపోయినది. ఆలయంలో వేగుజామున అమ్మవారి మూల విరాట్కు పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు దర్శన వసతి కల్పించారు. అలాగే మూలస్థాన బోయకొండ గంగమ్మ, అద్దాల మండపంలోని బోయకొండ గంగమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. రణభేరి గంగమ్మ ఆలయంలో అభిషేక పూజల అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు రణభేరి గంగమ్మ దర్శనానంతరం బోయకొండ గంగమ్మ ఆలయమునకు చేరుకుని పొంగళ్ళు, ధీలు, వడిభాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అమ్మవారి పవిత్రమైన కుంకుమ, నిమ్మ పండు, పూలను అర్చకులు అందజేశారు. భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో ఈవో చంద్రమౌళి తన సిబ్బందితో కలిసి క్యూలైన్లను పర్యవేక్షించారు. ఆలయ సిబ్బందిచే ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్లు సురేందర్ రెడ్డి, మణి, వీరకుమార్, ఎల్. రెడ్డి ప్రధాన అర్చకులు గంగిరెడ్డి అర్చకులు సుధాకర్ గంగిరెడ్డి, దాము, మునిరాజ, హరి పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జన వేడుకలు



కుప్పం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : గుడిపల్లి మండలంలోని కాడేపల్లి గ్రామంలో ఆదివారం నాడు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథుని నిమర్జనం వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాడేపల్లి యువత పాల్గొని గణనాథునికి పూజా కార్యక్రమాలను నిర్వహించి నిమర్జనం జరిపారు. గణనాధుని నిమర్జనంలో భాగంగా స్వామివారి లడ్డు ప్రసాదం వేలం పాట నిర్వహించగా కాడేపల్లికి చెందిన భాస్కర్ 5వేలు రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకొని భక్తులకు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవేంద్ర, రాము తాడేపల్లి యువత పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో ఐఆర్ఎం విద్యార్థులు విజయ భేరి




కుప్పం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి ఐ ఆర్ ఎమ్ డిగ్రీ కాలేజీలో నేడు విడుదలైన ఎస్వీ యూనివర్సిటీ డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో ఐ ఆర్ ఎండిగ్రీ కాలేజ్ విద్యార్థులు కుప్ప పట్టణం మొదటి స్థాయిలో ఒకటవ ర్యాంకు సాధించినట్లు 1 వ ర్యాంకులు సాధించినట్లు చైర్మన్ దయానిధి తెలిపారు బిబిఏ విభాగంలో సౌమ్య శ్రీ 9.17, బికాం విభాగంలో సుమ 9.17, బిఎస్సి ఎంపిసి ఎస్ విభాగంలో భువనేశ్వరి 9.01 ,బి జడ్ సి విభాగంలో మేఘన 8.51 మార్కులతో పట్టణ టాపర్స్ గా నిలిచారని తెలిపారు కాలేజీ టాపర్లుగా నిలిచిన ఐఆర్ఎం ఆణిముత్యాలు శివరంజని, బావని, రసిక, బిందు, హర్షిత, మేఘన, కావేరి, ఉన్నాయ్ కులశం, ఉమాదేవి, ఇంతటి విజయానికి అహర్నిశలు కృషి చేసిన ఆ ధ్యాపక బృందాన్ని చైర్మన్ దయానిధి, మరియు ప్రిన్సిపల్ లక్ష్మి దేవి పుష్పగుచ్చంతో అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం



కుప్పం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించిఅత్యంత నాణ్యమైన వైద్యంతోపాటు బెంగళూరు నగరంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు వైదేహి ఆసుపత్రి వారి వైద్య సేవలను పేద ప్రజల సద్విని చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ సుధీర్ అన్నారుఈరోజు స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల నందు సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది ఈ శిబిరంలో కార్డియాలజీ గుండె అంకాలజీ క్యాన్సర్ న్యూరాలజీ నరాలు గ్యాస్ట్రోఎంటరాలజీ ఈ ఎన్ టి మొదలైన విభాగాలకు సంబంధించిన వైద్య బృదం దాదాపు 320మంది రోగులను పరీక్షించి ఉచిత మందులను పంపిణీ చేశారు అదేవిధంగా అవసరం ఉన్నవారికి బెంగళూరు వైదేహి ఆసుపత్రికి సిపార్స్ చేసారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజు అంజ జేయ దేవస్థానం చైర్మన్ కుమరేష్, వైదేహి ఆసుపత్రి వైద్య సిబ్బంది డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వామివారి అన్నదానానికి మూడు టన్నుల కూరగాయలు విరాళం



కాణిపాకం, సెప్టెంబర్ 24, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానానికి 3 టన్నుల కూరగాయలు విరాళం దాత గోపాల్ రెడ్డి గారు, వారి మిత్రబృందం కర్ణాటక, హోసూరు వాస్తవ్యులు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో వెంకటేశు గారు, అన్నదానం ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ రంగస్వామి, తదితరులు ఉన్నారు.

## బిసి హాస్టల్ జనావాసాల మధ్య పెద్ద పాము



కుప్పం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : గుడిపల్లి మండల లోని బిసి హాస్టల్ ప్రాంతంలోని జనావాసాలకు మధ్యలో పెద్ద పాము కనిపించడంతో ఆదివారం నాడు. ఆ కుటుంబాలు భయభ్రాంతుల కు గురి అయినారు ఈ సమాచారం గుడిపల్లి మండల పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ టిడిపి నాయకుడు మంజునాథ్ కి సమాచారం అందించారు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే అడవి శాఖ సిబ్బంది.. రహీంకు సమాచారం అందించిన వెంటనే అడవి శాఖకు సంబంధించి నశివకు వెంటనే సమాచారం అందించి శివ అనే వ్యక్తి చాకచక్యంగా స్థానికుల సహాయంతో ఆ పామును వెంటనే పట్టుకుని మల్లప్ప కొండ అడవి ప్రాంత పరిసరాలకుజాగ్రత్తగా తరలించారుదీనితో స్థానికులు అడవి శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు

## గజవాహనంపై ఊరేగిన గజముఖుడు



కాణిపాకం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : స్వయంభు పరిశుద్ధ వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు గజవాహనంపై గజముకుడు ఊరేగారు ఈ ఉత్సవానికి కాణిపాకం వనియా నాయకర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు ఉదయం స్వామివారి మూలవరాట్కు ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి మూలవిరాట్కు ప్రత్యేక అలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన అనంతరం స్వామివారిని భక్తులకు దర్శనమిచ్చారు రాత్రి సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామివారి కె ఉభయదారులు ఉభయ వరస తీసుకురాగా ఆలయ అలంకారణ మండపంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితుల మాంత్రోత్సవాల మధ్య స్వామివారిని గజవాహనంపై గజ ముక్కుని ఆశనులు చేసి కాణిపాక పురవీధుల్లో భక్తులకు మంగళ వాయిద్య తాళమేల ధనుల మధ్య కానిపాకం పురవీధుల్లో సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామి భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేష్ చైర్మన్ మోహన్ రెడ్డి ఏఈఓ కృష్ణారెడ్డి విద్యాసాగర్ రెడ్డి ఉభయ దారులు ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# కేసులకు భయపడం

- క్రియాశీలక కార్యకర్తలే జనసేనకు బలం
- కోట్లు కొల్లగొట్టే నాయకులు లేకపోవడం మా పార్టీ చేసుకున్న అదృష్టం
- ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతాం
- దెబ్బతిన్న వారిని తొక్కుకుంటూ పైకి రావాలన్న నీచరాజకీయం జనసేన చేయదు
- ఒక్కో క్రియాశీలక సభ్యుడు పది మంది తటస్థ ఓటర్లను ప్రభావితం చేయాలి
- ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం అనంతరం మీడియాతో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

తిరుపతి, సెప్టెంబర్ 24, మనం న్యూస్: అధికార పార్టీ పెట్టే అక్రమ కేసులకు జనసేన భయపడదన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు. జనసైనికులు భూములు దోచుకుంటేనో... స్కామ్ లు చేశారనో కేసులు పెట్టించుకోలేదని, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తుంటే కేసులు పెడుతున్నారన్నారు. ఆదివారం తిరుపతిలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం అనంతరం నాగబాబు మీడియాతో మాట్లాడారు. గతంలో రాయలసీమ జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో చిత్తూరు, కడప జిల్లాల్లో పర్యటించలేదన్నారు. అందుకే తమ పార్టీ నాయకుల్లో ఆత్మ స్థైర్యం నింపి, క్షేత్ర స్థాయిలో జరిగే అనేక అంశాలపై అందరితో మాట్లాడేందుకు వచ్చామన్నారు. జనసైనికులు చిన్నచిన్న కార్యక్రమాలు చేసినా సరే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసైనికులు ఇలాంటి కేసులకు భయపడరన్నారు.



చిత్తూరు జిల్లాలో ప్రజాప్రతినిధులు చేసే అన్యాయాలు, అక్రమాలకు ఎదుర్కొనే ప్రయత్నంలో తమ నాయకులపై అనేక చేసులు పెట్టారన్నారు. తమ నాయకులు న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తే కేసులు పెడుతున్నారన్నారు. చంద్రబాబుని జైల్లో పెట్టిన సందర్భంలో ఆయన్ని కలిసి భవిష్యత్‌లో టిడిపి జనసేన కలిసి పోటీ చేయడానికి తమ పార్టీ అధ్యక్షులు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎవరు సిఎం అవ్వాలనే దానికంటే ముందు ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. తమ నాయకుడికి ప్రజల శ్రేయస్సు ముఖ్యమన్నారు. పార్టీ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. టిడిపి కూడా అదే ధోరణితో ఉండటం వల్ల కలిసి వెళ్లాలని నిర్ణయం తీసుకు ఇచ్చారన్నారు. జనసేనలో 99 శాతం మంది పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉన్నారన్నారు. ఎవరైనా ప్యాకేజ్ స్టార్ అంటే చెప్పుతో కొడతామన్నారు. డాక్టర్ హరిప్రసాద్ లాంటి నాయకులు చిత్తూరు జిల్లాకు చాలని, భూ ఆక్రమణలు చేసిన వాళ్లు, వందల కోట్లు దోచుకున్న వారు తమకు అవసరం లేదన్నారు. వారాహి యాత్ర రాయలసీమలో చాలా బలంగా నిర్వహించబోతున్నామన్నారు. అంతకు ముందు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దౌర్జన్యాలు దోపిడీలు ఎక్కువగా పెరిగిపోయాయన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేయకుండా ప్రజా సమస్యల పట్ల జనసైనికులు పోరాటం చేస్తున్నారన్నారు. శాండ్, ల్యాండ్, వైన్, మైన్‌ను అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి. పార్టీ జెండాను గడ గడపకూ తీసుకువెళ తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, జనసేన పార్టీ ఆస్ట్రేలియాకో ఆర్డినేటర్ కలికొండ శశిధర్, జనసేన నేతలు కిరణ్ రాయల్, రాజారెడ్డి, కీర్తన, నియోజకవర్గ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




న్నామన్నారు. ఎవరు సిఎం కావాలనేది కాల మే నిర్ణయిస్తుందన్నారు. జనసేనలో నాయకత్వ లోపం లేదని, జనసైని కులంతా నాయకులేనన్నారు. కోట్లు కొల్లగొట్టే నాయకులు తమ పార్టీలో లేకపోవడం తమ అదృష్టమన్నారు. ఒకరు దెబ్బతింటే వారిని తొక్కేసి పైకి రావాలని జనసేన ఎప్పటికీ ప్రయత్నం చేయదన్నారు. అవకాశవాద రాజకీయాలు, నీచ రాజకీయాలను జనసేన ఎప్పటికీ చేయదన్నారు. చం ద్రబాబు ఆ పరిస్థితిల్లో ఉన్నప్పుడు ఆయనకు, టిడిపికి తమ నాయకుడు ఒక భరోసా

## డయల్ యువర్ కమిషనర్, స్పందన



తిరుపతి, సెప్టెంబర్ 24, మనం న్యూస్: డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఎఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సెప్టెంబర్ 25వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాధులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ గారు తెలియజేసారు.

## గ్రామ గ్రామాన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ధర్మ ప్రచార రథం



శాంతిపురం, సెప్టెంబర్ 24, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం వారి ఆధ్వర్యంలో స్వామి వారి ధర్మ ప్రచార రథాన్ని వివిధ గ్రామాలు మరియు పట్టణాల్లో చిత్తూరు జిల్లా నందు 16.9.2023 నుండి 15.10.2023 వరకు నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా కాణిపాక వినాయక స్వామి మరియు ఇతర దేవాలయాల ప్రాశస్త్యము,స్థల పురాణము, విలువలు సనాతన ధర్మ సూత్రాలు ఆలయ పవిత్రత గురించి తెలియజేయడం స్వామి వారి ధర్మ ప్రచార రథం యొక్క ముఖ్య ఉద్దేశమని కాణిపాక దేవాలయ సిబ్బంది తెలిపారు. ఇందులో భాగంగా 24.09.2023 ఆదివారం శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు గ్రామం నందు స్వామివారి ధర్మ ప్రచార రథం చేరుకుంది. గ్రామ వీధులలో స్వామి వారి ప్రచార రథం ఊరేగింపుగా వచ్చినది. ధర్మ ప్రచార రథంలోని వేద పండితులు అర్చక స్వాములు మాట్లాడుతూ భక్తుల వద్దకే భగవంతుడు అని అన్నారు.గ్రామ ప్రజలు ప్రచార రథానికి మరియు స్వామివారికి సాదర స్వాగతం పలుకుతూ స్వామి వారికి పూజలు భజనలు నిర్వహించి, తీర్థప్రసాదాలు తీసుకున్నారు.ఆలయం తరుపున బ్రహ్మోత్సవాలకు సంబంధించి పుస్తకాలను మరియు దేవాలయ కార్యక్రమాల గురించి కరపత్రాలను భక్తులకు అందించారు. మండలంలో పలు గ్రామాలలో ధర్మ ప్రచార రథం చేరుకుని గ్రామాల్లో ప్రజలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ మరియు దేవాలయ సిబ్బంది, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు విడుదల కావాలని ఆంజనేయ స్వామికి పూజలు

- గాలి.మురళి నాయుడు



తొట్టంబేడు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆదివారం కొంతనేరి పంచాయతీ మెయి న్ రోడ్డు నందు వెలసివున్న ఆంజనేయ స్వామి ఆలయం నందు త్వరగా విడుదల కావాలని ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆంజనేయ స్వామికీ పూలాభిషేకం వారి కుటుంబ సభ్యులమీద అర్చనలు పూజ కార్యకమాలు జరిపించిన అనంతరం చంద్రబాబు నాయుడు త్వరగా విడుదలై వారు వారి కుటుంబ సభ్యులు ప్రజాసేవలో పున:రంకితం కావాలని యువగళం పాదయాత్ర సజావుగా జరగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రైతు విభాగం ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు మాజీ ఎంపీటీసీ విజయకుమార్ నాయుడు,సీనియర్ నాయకులు మైనంపాటి చలపతి, చెరుకూరి.శంకర్ నాయుడు, పోతు గుంట పోలయ్య నాయుడుసాయిబాబా నాయుడు, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెరిమి. వెంకటసుబ్బయ్య, ప్రభాకర్, చెంచయ్య, పెంచలయ్య, లెక్కల రమేష్, నాయుడు,గౌరీ శంకర్, జనమాల రాజయ్య,, వెంకటాచలం,నాని, (జ్ఞానేంద్ర)కమల్ నాథ్, రఘురామయ్య, చలపతి,వెంకట్రామ నాయుడు, బుజ్జి నాయుడు,పుల్లూరు వెంకటా చలపతి,పవన్ కుమార్ వినోద్ కుమార్, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు

## పేలుడుపై కేసు నమోదు

- ఎస్ఐ. వెంకట నరసింహులు



సోమల, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : సోమల మండలం కలమందలవారిపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల వరండాలో టపాసుల మందు పేలడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు.ఎస్ఐ వివరాల మేరకు వంగసానివారిపల్లిలో కాపురం ఉండు వినోద్ అనే చంటి మరి కొంత మంది తమ పొలాల్లో ఎలుకలను పట్టడానికి పులిచెర్ల మండలానికి చెందిన గంగరాజు, రాజశేఖర్ లను తీసుకు వచ్చారు. ఎంపీపీ స్కూలు ఆవరణంలో శనివారం రాత్రి అడవి పందులను, పిల్లులను చంపడానికే ఉపయోగించే టపాసుల పౌడర్ కిటికీకి తగిలించుచుండగా అది క్రిందపడి పేలింది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలు కాగా వారు పారిపోయారు. గ్రామస్తులు ద్వారా సమాచారం అంసుకున్న స్కూల్ హెచ్ఎం భాస్కర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## అలింకో మరియు తిరుపతి ఎంపీ నిధులు

- దివ్యాంగులకు ఉపకరణ పరికరాల పంపిణీ





తిరుపతి, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : అలింకో మరియు తిరుపతి ఎంపీ నిధులతో దివ్యాంగులకు ఉపకరణ పరికరాల పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, నెల్లూరు జడ్పి ఛైర్మన్ ఆనం అరుణమ్మఆదివారం నిర్వహించబడిన పంపిణి కార్యక్రమంలో .38 లక్షల.70 వేల రూపాయల విలువ గల 316 ఉపకరణ పరికరాలను 225 మంది దివ్యాంగులకు మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, నెల్లూరు జడ్పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. మొదటగా ఈ సంవత్సరం మే నెలలో దివ్యాంగులకు ఉపకారణాల పంపిణి చేసేందుకు అలింకో ఆదర్వంలో శిబిరం నిర్వహించబడిన విషయం విధితమే.ఈ శిబిరంలో మోటారైజ్డ్ ట్రై సైకిల్స్ పంపిణీ కొరకు 66 మంది దివ్యాంగులను గుర్తించగా అందులో 35 మంది అర్హులు సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన వారీగా అలింకో సంస్థ వారు గుర్తించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉపకారణాల పంపిణీ కోసం ఎంపీ గురుమూర్తి ద్వారా అలింకో సంస్థ వారిని సంప్రదించి అర్హులను గుర్తించేదుకు శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే ఒక్కో మోటారైజ్డ్ ట్రై సైకిల్ విలువ రూ.42 వేల రూపాయలు కాగా అలింకో వారు 25 వేలు అందించగా మరో 17 వేల రూపాయలు అర్హత పొందిన దివ్యాంగులు కట్టవలసి ఉండగా తిరుపతి ఎంపీ ముందుకు వచ్చి మంచి మనసుతో తన నియోజకవర్గ నిధుల నుంచి రూ.5 లక్షల 95 వేల రూపాయల మొత్తాన్ని కేటాయించి నేడు ఈ వాహనాలను వారికి అందించేందుకు కృషి చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ కోరిన వెంటనే ముందుకు వచ్చి అర్హులను గుర్తించి ఉపకరణాలను పంపిణీ చేసేందుకు సహకరించిన అలింకో సంస్థ వారికీ ధన్యవాదములు తెలియజేశారు. ముఖ్యంగా దివ్యాంగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందించి అలింకో వారితో మాట్లాడి ఒప్పించామని తెలియజేసారు. నియోజకవర్గ అభివృద్ధిలో కాని నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు గుర్తించడంలో కాకాణి ఆయనకీ ఆయనే సాటి అని ఎంపీ గురుమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో 66 మందికి మోటారైజ్డ్ ట్రై సైకిల్స్, 24 మందికి కృత్రిమ అవయవాలు, 102 మందికి శ్రవణ యంత్రాలు, 17 మందికి ట్రై సైకిల్స్, మరియు చంక కర్రు, చేతి కర్రు, అందుల చేతి కలు, వీల్ చైర్స్, సెల్ ఫోన్స్, సి.పి చైర్, రోలేటర్ లాంటి మొదలగు ఉపకారణాలు దివ్యాంగులకి పంపిణీ చేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డాలర్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి



రామచంద్రాపురం, సెప్టెంబర్ 24, మనం న్యూస్: మండల కేంద్రంలో రామచంద్రాపురంమండల కేంద్రంలో బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు ముందుగా మండల కేంద్రములోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయకుడు ప్రత్యేక పూజలో డాలర్స్ గ్రూప్ అధినేత చమరపాకు దివాకర్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా చేరుకున్న ఆయనకు బాల వినాయక కమిటీ నిర్వాహకులు యువత ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం యువత ఉట్టికొట్టే కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఐకమత్యంతో యువత చేస్తున్న మహత్తర కార్యక్రమాన్ని చూసి అభినందించారు మీరు ఏ కార్యక్రమం చేపట్టినా నావంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు అనంతరం వినాయక విగ్రహం వాహనంపై ఉంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భారీ సంఖ్యలో యువత పాల్గొని స్వామివారి కి ప్రత్యేక అలంకరణ చేసి మిట్టూరు, కమ్మకండ్రిగ, గంగిరెడ్డి పల్లి, రామిరెడ్డిపురం,గంగమాంబపురం,పి వి పురం, బలిజపల్లి,సంజీవరాయపురం మీదుగా ఊరేగిస్తూ రాయలచెరువులో భక్తిశ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనం చేసారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోయువత, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి నిమజ్జనం

- బంగారుపాలెం మండలంలోని మేర తాళాలతో గణనాధుని ఊరేగింపు



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : వినాయక చవితి సందర్భంగా గత ఏడు రోజులుగా మేజర్ వీధి. రాజా వీధి. తగువారి పల్లి. మొగిలి. మొగిలి వారి పల్లి. ఇందిరమ్మ కాలనీ. శాంతి నగరం. తదితర గ్రామాల్లో వినాయకుడు7. రోజులుగా వినాయకుని పూజ చేసి బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదుగా ఊరేగింపుని మజ్జలకు ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఛైర్మెన్ రాయదుర్గ నియోజకవర్గం పరిశీలకుడు. రాష్ట్ర పాలకేరి కార్పొరేషన్ ఛైర్మన్. ఎం.ఎ కుమార్ రాజా. మొగిలి వారి పల్లి సర్పంచ్ శ్రీనివాసులు. ఎంబి కృష్ణమూర్తి. పలువురు రాజకీయ నాయకులు గ్రామస్తులు వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయకుడు నిమంతులకు నిర్వహించారు. సంవత్సరాలకు ఒకసారి గణదుని సేవ చెడు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వినాయక లడ్డును రూ.91,116 పాడిన వీఆర్వో అంజికుమార్

- కురబలకోటలో కోలాహలంగా నిమజ్జనం



కురబలకోట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : మండల కేంద్రం కురబలకోటలో ఆదివారం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. జనవన్న కట్ట యువత ఆధ్వర్యంలో బ్యాండు మేళాలతో యువత డ్యాన్సులతో అత్యంత వైభవంగా కోలాహలంగా సాగించారు. ఈ సందర్భంగా వినాయకుని లడ్డును ఇదివరలో అంగళ్ల వీఆర్వోగా పనిచేసి ప్రస్తుతం రామసముద్రం మండలం కప్పల్లె వీఆర్వోగా పనిచేస్తున్న అంజికుమార్ రూ.91,116కు వేలం పాటలో వినాయక లడ్డును పాడి అందర్నిఆశ్చర్యపరిచారు. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇతని స్వగ్రామం కురబలకోట. వేలం పాటలో లడ్డూను అధిక పాటకు పాడి దక్కించుకున్నారు. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన వేలం పాట కురబలకోట మండలంలోనే కాకుండా తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రాంతాల్లో ఇది రికార్డుగా మారింది. వీఆర్వోను గ్రామస్తులతో పాటు ఉత్సవ కమిటీ అభినందించారు. అలాగే బసవన్న కట్ట యువత కలకం టెంకాయను రూ. 45 వేలకు, వినాయకుని పట్టు వస్త్రాలను ఈతకోటి మునిరాజ రూ. 40 వేలకు వేలంపాటలో పాడారు. వీఆర్వో అంజికుమార్ దంపతులు, ఉప సర్పంచ్ రజనీ రాజశేఖర్, స్థానిక యువత. గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోలాహలంగా వినాయక నిమజ్జనం

గుడిపాల, సెప్టెంబర్ 24, మన న్యూస్: వినాయక చవితి సందర్భంగా ఆదివారం మండలంలోని ఎగువ చెరువు ముందు గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కాలనీలో నాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీలో గత మూడు రోజులుగా వినాయక ఉత్సవాలని ఆరంభించారు ఇందులో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాలు తోపాటు ఉట్టి కొట్టడం తో పాటు చిన్నాల నుండి వృద్ధుల వరకు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని వినాయకుడిని నిమజ్జనానికి తోడ్పడ్డారు వినాయకుని. నిమజ్జనాని బాన సంచారాలతో వినాయకుడు నిమజ్జనం జరిగింది ఇందులో సర్పంచ్ హేమాద్రి పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా 9 వందే భారత్ రైళ్లు పట్టాలెక్కాయి

(మొదటిపేజీ తరువాయి)

నేస్తం భారతీయ రైల్వే. మన రైళ్లలో ఒకరోజులో ప్రయాణించేవారి సంఖ్య ఎన్నో దేశాల జనాభాకంటే ఎక్కువ. రైల్వేలో మేం తీసుకువస్తున్న మార్పులు అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను మారుస్తాయి. రైల్వే మంత్రుల సొంత రాష్ట్రంలోనే రైల్వేను అభివృద్ధి చేయాలనే స్వార్థపర ఆలోచన దేశాన్ని ఎంతో నష్టపరిచింది. ఏ రాష్ట్రాన్నీ విస్మరించకుండా అందరితో కలిసి అందరి అభివృద్ధికి పాటుపడాలనేదే మా విధానం' అని వివరించారు.

### ప్రయాణికుల సూచనలతో మార్పులు

వందేభారత్ కొత్తరైళ్లలో సదుపాయాలను గతంలో కంటే మరింత మెరుగుపరిచినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికుల సలహాలు, సూచనల మేరకు ఈ మార్పులు చేసినట్లు వెల్లడించారు. సీట్లు మరింత వెనక్కి వాలేలా సౌకర్యవంతంగా మార్చారు. మెత్తటి కుషన్ ఏర్పాటు చేశారు. ఎగ్జిక్యూటివ్ ఛైర్కార్ సీట్ల రంగును ఎరుపు నుంచి నీలానికి మార్చడంతోపాటు, సీట్ల వెనుక మ్యాగజైన్లు ఉంచుకొనే ఏర్పాటు చేశారు. సీట్ల కింద ఉండే ఛార్జింగ్ పాయింట్లను సులువుగా వాడుకునేలా మార్చారు. మరుగుదొడ్లలో దీపాల కాంతి పెంచారు. వాష్బేసిన్ నుంచి నీళ్లు బయటికి చిమ్మకుండా వాటి లోతు పెంచారు. దివ్యాంగుల చక్రాల కుర్చీలు భద్రపరిచేందుకు ప్రత్యేక పాయింట్లు కేటాయించారు. మెరుగైన ఎయిర్ కండిషనింగ్ కోసం ప్యానెల్స్లో మార్పులు చేశారు. రైలుపెట్టెల్లో అగ్ని ప్రమాదాలను గుర్తించే వ్యవస్థను మరింత మెరుగుపరిచారు.

తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు వందే భారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇక, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభోత్సవంలో తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రధాని అయ్యాకే రైల్వేశాఖ నూతన శకం ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో అభివృద్ధి చేపడుతున్నారు. ఒకేసారి 9 వందే భారత్ రైళ్లను ఆదివారం ప్రారంభించారు. ఇప్పటికే తెలంగాణ, ఏపీ మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. తాజాగా మరో వందే భారత్ రైలు కాచిగూడ, బెంగళూరు ప్రారంభమైంది. మూడు రాష్ట్రాలు, 12జిల్లాలకు ఈ రైలు అందు బాటులో ఉంటుంది. ఐటీ ఉద్యోగులకు చాలా సౌకర్యవంతంగా ఈ రైలు ఉంటుంది. వచ్చే నెల 1న మహబూబ్ నగర్, వచ్చే నెల 3న నిజామాబాద్ జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. తెలంగాణలో కొత్త రైల్వే ప్రోజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారు. తెలంగాణకు రూ.4418 కోట్ల బడ్జెట్ రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం కేటాయిం చింది. రూ.31,200 కోట్ల రైల్వే ప్రోజెక్టులు పనులు సాగుతున్నాయి. కాచిగూడ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా చేపట్టబోతున్నాం అని కామెంట్స్ చేశారు.

### కొత్త వందేభారత్ రైళ్ల రూట్లు ఇవే:

#### ఉదయ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయ్‌పూర్-జైపూర్ మధ్య నడుస్తుంది. ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణిస్తున్న అత్యంత వేగవంతమైన రైలు కంటే ఇది దాదాపు 30 నిమిషాల సమయాన్ని ఆదా చేస్తుంది. రాజస్థాన్లో ఇది మూడో వందే భారత్ రైలు. మిగిలిన రెండు జోధ్పూర్-సబర్మతి, అజ్మీర్-ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్.

#### తిరునెల్వేలి-మధురై-చెన్నై వందే భారత్

తిరునెల్వేలి-మధురై-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తిరునెల్వేలి, మధురైలను చెన్నైతో కలుపుతుంది. దీంతో ప్రయాణ సమయం రెండు గంటలకు పైగా తగ్గే అవకాశం ఉంది. ఈ రైలు తిరునెల్వేలి జంక్షన్ నుంచి బయలుదేరి విరుదునగర్, మధురై, దిండిగల్, తిరుచిరాపల్లిలో అనేక స్టాప్లతో చెన్నై చేరుకుంటుంది.

#### కాచిగూడ-బెంగళూరు

ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్లోని కాచిగూడ-బెంగళూరులోని యశ్వంత్‌పూర్ మధ్య నడుస్తుంది. మహబూబ్నగర్, కర్నూలు,





అనంతపురం, ధరంవరం స్టేషన్లలో స్థానికంగా ఆగుతుంది. ఈ రైలులో 530 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యంతో ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్, ఏడు ఛైర్ కార్ కోచ్లు ఉంటాయి.

#### విజయవాడ-చెన్నై వందే భారత్

చెన్నైలో ప్రధాని మోదీ ప్రారంభించనున్న రెండో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇది. ఈ రైలు తిరుపతి పుణ్యక్షేత్రానికి రేణిగుంట మార్గంలో వెళ్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్లోని తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా విజయవాడ, చెన్నై మధ్య నడుస్తుంది.

#### పాట్నా-హౌరా వందే భారత్

ఈ రైలు మార్గం బీహార్లోని పాట్నా జంక్షన్ను పశ్చిమ బెంగాల్లోని హౌరాతో కలుపుతుంది. ఇది 6 గంటల 35 నిమిషాల్లో 532 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది. ఈ రైలు పాట్నా సాహెబ్, మొకామా, లక్కీసరాయ్ జంక్షన్, జసిదిహ్, జమ్తారా, అసన్సోల్, దుర్గాపూర్లలో రెండు నిమిషాల చొప్పున ఆగుతుంది.

#### కాసరగోడ్ - తిరువనంతపురం

కాసరగోడ్ - తిరువనంతపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కేరళకు చెందింది. ఇది సుమారు మూడు గంటల ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ఏడు గంటల 55 నిమిషాల్లో 573 కి.మీ. ప్రయాణిస్తుంది.

#### పూరీ-భువనేశ్వర్- రూర్కెలా

ఈ రైలు ఒడిశాలోని పూరిలో ఉదయం 5 గంటలకు బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం 12:45 గంటలకు రూర్కెలా చేరుకుంటుంది. తిరిగి వచ్చే సమయంలో, రైలు రూర్కెలా నుండి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు పూరీకి చేరుకుంటుంది. ఇది ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, దెంకనల్, అంగుల్, సంబల్పూర్ సిటీ, ఝుర్సుగూడలో స్టాప్లను కలిగి ఉంటుంది.

#### రాంచీ-హౌరా వందే భారత్

రాంచీ-హౌరా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు నడుస్తుంది. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్లోని నగరాలను కలిపే అత్యంత వేగవంతమైన రైలు ఇది. ఇది రాంచీలో ఉదయం 5:15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12:20 గంటలకు హౌరా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, రైలు హౌరా నుంచి మధ్యాహ్నం 3:45 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 10:50 గంటలకు రాంచీబాట్ చేరుకుంటుంది.

#### జామ్‌నగర్-అహ్మదాబాద్ వందే భారత్

జామ్‌నగర్-అహ్మదాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఐదు స్టాప్‌లతో 4 గంటల 40 నిమిషాల్లో 331 కి.మీ ప్రయాణిస్తుంది. ఇది జామ్నగర్లో 5:30 గంటలకు బయలుదేరి రాజ్‌కోట్, వాంకనేర్, సురేంద్రనగర్, విరామ్‌గామ్, సబర్మతి మీదుగా ఉదయం 10:10 గంటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది.

**టిక్కెట్ ధర ఛైర్ కార్ : రూ.1,420,**
**ఎగ్జిక్యూటివ్ క్లాస్ ధర : రూ.2,630.**



# ప్రతి అవకాశంలో మహిళా రెజ్లర్లను వేధించాడు

- ఢిల్లీ పోలీసులు వెల్లడి
- ఈ కేసును ఢిల్లీ కోర్టు విచారణ చేపడుతోంది
- తదుపరి విచారణను అక్టోబర్ 7కు వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అవకాశం దొరికినప్పుడల్లా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించారని కోర్టుకు తెలిపారు ఢిల్లీ పోలీసులు. ఆయనపై అభియోగాలు మోపడానికి తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. తజకిస్థాన్లో ఈవెంట్ సందర్భంగా ఓ రెజ్లర్ను గదిలోకి పిలిచి హగ్ చేసుకునేందుకు ప్రయత్నించారని కోర్టుకు పోలీసులు తెలిపారు. బాధితురాలు నిరసన తెలిపితే.. తాను తండ్రిలాగే దగ్గరికి తీసుకున్నట్లు బ్రిజ్ భూషణ్ చెప్పారని న్యాయమూర్తికి పోలీసులు చెప్పారు. అనుమతి లేకుండా తన శరీర భాగాలను దురుద్దేశంతో తాకాడని మరో మహిళా రెజ్లర్ పేర్కొన్న విషయాన్ని కూడా ధర్మాసనానికి వెల్లడించారు. ఇవన్నీ బ్రిజ్ భూషణ్ దురుద్దేశంతోనే చేశాడని పోలీసులు తెలిపారు. మహిళా రెజ్లర్ల ఆరోపణలను పరిశీలించడానికి బాక్సింగ్ లెజెండ్ మేరీ కోమ్ నేతృత్వంలో కమిటీ కూడా బ్రిజ్ భూషణ్‌ను నిర్దోషిగా పేర్కొనలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. బ్రిజ్ భూషణ్‌పై ఆరోపణల దర్యాప్తుకు కేంద్రం ఓ కమిటీని నియమించింది. అందుకు సంబంధించిన రిపోర్టును బయటకు వెల్లడించలేదు. కానీ ఓ కాపీని ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీసులకు అందించారు. మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో గరిష్ఠంగా మూడేళ్లు ఉంటుంది. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరుగురు మహిళా రెజ్లర్లు జూన్ 15న కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసును ఢిల్లీ కోర్టు విచారణ చేపడుతోంది. తదుపరి విచారణను అక్టోబర్ 7కు వాయిదా వేసింది.

# ప్రపంచ వాణిజ్యానికి అది ఆధారంగా నిలుస్తుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఒకేరోజు పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ కార్యక్రమాన్ని అక్టోబర్ 1న నిర్వహించనున్నట్లు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ వెల్లడించింది. గాంధీ జయంతిని (అక్టోబర్ 2) పురస్కరించుకొని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు దీన్ని చేపట్టనున్నట్లు తెలిపింది. 'మన్ కీ బాత్' 105వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రధాని మోదీ చేసిన రేడియో ప్రసంగంలో 'స్వచ్ఛత కోసం ఓ గంట శ్రమదానం చేయండి' అని పిలుపునిచ్చారు. అక్టోబర్ 1న ఉదయం 10గంటలకు సమష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఇది 'స్వచ్ఛాంజలి' అవుతుందన్నారు. అక్టోబర్ 1న మార్కెట్లు, రైల్వే ట్రాకులు, పర్యాటక కేంద్రాలు, నీటి వనరులు, ప్రార్థనా మందిరాలతోపాటు జనసముదాయ ప్రాంతాల్లో చేపట్టే ఈ భారీ శుభ్రతా కార్యక్రమంలో పాల్గొనాలని పౌరులకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. ప్రతి పట్టణం, ప్రతి గ్రామ పంచాయతీతోపాటు పౌర విమానయానం, రైల్వేలు, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల్లోనూ స్థానిక పౌరుల భాగస్వామ్యం ఉంటుందని తెలిపింది. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న ఎన్జీవోలు, సంక్షేమ సంఘాలు, ప్రైవేటు సంస్థలు.. ఆన్‌లైన్ పోర్టల్లో అప్లై చేసుకోవడం లేదా జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలియజేసింది.

ప్రపంచ వాణిజ్యానికి ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ కారిడార్ దశాబ్దాల పాటు ఆధారంగా నిలుస్తుందని, చరిత్రలోదీన్ని గుర్తు చేసుకుంటారని ప్రధాని మోడీ అన్నారు. దేశం గొప్ప వాణిజ్యశక్తిగా ఉన్నప్పుడు సిల్క్ రూట్‌ను ఉపయోగించదనే విషయాన్ని గుర్తు చేసుకున్నారు. జీ 20 సదస్సు సందర్భంగా 'ఇండియా మిడిల్ ఈస్ట్‌యూరప్ ఎకనామిక్ కారిడార్'ను భారత్ సూచించిందని చెప్పారు. చంద్రయాన్ 3 విజయం, జీ20 సదస్సు నిర్వహణ దేశంలో ప్రతి పౌరుడి ఆనందాన్ని రెట్టింపు చేశాయని మోడీ అభిప్రాయపడ్డారు. ప్రజల నుంచి తనకు వచ్చిన సందేశాల్లో ఎక్కువగా ఈ రెండింటి గురించే ప్రస్తావించినట్లు తెలిపారు. జీ20 అధ్యక్ష హోదాలో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వడం ద్వారా భారత దేశ నాయకత్వాన్ని ప్రపంచం గుర్తించిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన 'భారత్ మండపం' ప్రస్తుతం సెలబ్రిటీగా మారిందని, ప్రజలు దాని ముందు నిలబడి సెల్ఫీలు తీసుకుంటున్నారని అన్నారు. సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ రంగం తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉపాధి కల్పిస్తుందని, పర్యాటకులను



ఆకట్టుకునేందుకు చిత్తశుద్ధి అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు. జి 20 సదస్సు నిర్వహణ తర్వాత భారత దేశ చిత్తశుద్ధి మరింత పెరిగింది. ఈ సమావేశాల సందర్భంగా భారత్కు వచ్చిన వివిధ దేశాల ప్రతినిధులు దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, మనసంస్కృతి, వారసత్వ సంపదలు, వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌కు, కర్ణాటకలోని హోయసల ఆలయానికి ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కడం ఎంతో గర్వించదగిన విషయం. ఈ రెండింటి గుర్తింపుతో భారత్‌లో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితా 42కు చేరింది అని ప్రధాని మోడీ అన్నారు.

### హైదరాబాద్ బాలికను ప్రశంసించిన ప్రధాని

ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా కీలక అంశాలపై ప్రధాని మోదీ ప్రసంగిస్తుంటారు. దీనిలో భాగంగా ఆయన హైదరాబాద్‌కు చెందిన ఆకర్షణ సతీశ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆకర్షణ సతీశ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఏడో తరగతి చదువుతోంది. పుస్తక పఠనంపై ఉన్న ఆసక్తితో ఇతరులను కూడా చదివించాలని ప్రయత్నిస్తోంది. తండ్రి డా.సతీశ్ కుమార్ ప్రోత్సాహంతో పుస్తకాలను సేకరించడం అలవాటు చేసుకుంది. అంతేకాకుండా ఆసుపత్రి అధికారుల అనుమతితో ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో, పలు ప్రాంతాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. చిన్న వయసులోనే సమాజానికి తన వంతు కృషి చేస్తున్నందుకు ఈ కార్యక్రమం ద్వారా ఆకర్షణని ప్రధాని మోదీ అభినందించారు. ఆకర్షణ సతీశ్ చదవడం, కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఉన్న ఆనందాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఈ బాలిక కృషికి నా అభినందనలు. ఆకర్షణను చూసి గర్విస్తున్నాను అని అన్నారు. చిన్నారి ప్రయత్నానికి మెచ్చిన రాష్ట్రపతి నుంచి కూడా గతంలో ప్రశంసలు లభించాయి.



# నితీష్ ప్రధాని అవుతారు

## ఆయనకు మించిన సమర్థుడు లేడు: జేడీయూ నేత

పాట్నా, సెప్టెంబర్ 24 : బిహార్ సీఎం నితీష్ కుమార్ ప్రధానమంత్రి అవుతారని జేడీయూ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలో నితీష్ కుమార్ ప్రధాపి అభ్యర్థిగా ఉంటారని బిహార్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మహేశ్వర్ హజారీ పేర్కొన్నారు. నితీష్‌కు మించిన సమర్థుడైన నాయకుడు మరొకరు లేరని అన్నారు. నితీషే ప్రధానమంత్రి అభ్యర్థనే విషయాన్ని ఇండియా కూటమి తర్వలోనే ప్రకటిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2024 లోకసభ ఎన్నికలకుముందు పార్టీ సన్నద్ధత గురించి ఆయన మాట్లాడుతూ.. సీఎం నితీష్ కుమార్లో ప్రధానికి కావాల్సిన అన్ని అర్హతలు, లక్షణాలు ఉన్నాయని అన్నారు. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి పేరును ఎప్పుడు ప్రకటించినా.. అది నితీష్ కుమార్ పేరే అయి ఉంటుందని తెలిపారు. దేశంలో రామ్మనోహర్ లోహియా తర్వాత మహోన్నతమైన సోషలిస్టు నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది నితీష్ కుమార్ జీ అని ప్రధాని నరేంద్ర మోదీ గతంలో వ్యాఖ్యానించారని, నితీష్ కుమార్ 5 సార్లు కేంద్రంలో మంత్రిగా 18 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.కాగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. 26 ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియా' కూటమిగా ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే.. ఇందులో ప్రధాని అభ్యర్థి ఎవరు? అనే విషయంపై మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. దీనిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని కూటమి నేతలు చెప్తున్నప్పటికీ.. మమతాబెనర్జీ, నితీష్ కుమార్, రాహుల్ గాంధీ ఇలా పలువురు నాయకులు ప్రధాని అభ్యర్థి బరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మహేశ్వర్ హజారీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలా ఉండగా.. నితీష్ కుమార్ మాత్రం తనకు ప్రధాని పదవిపై ఎలాంటి ఆశలు లేవని ఇదివరకే అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఏకమై ముందుకు సాగాలన్నదే తన కోరిక అని తెలిపారు. అయితే 2024 లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతిపక్షాల ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తానని చాలాసార్లు చెప్పారు.



# సరిహద్దులో కంచె..

ఇంఫాల్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : మణిపూర్- మయన్మార్ సరిహద్దు వెంబడి 70 కి.మీ. మేర కంచె నిర్మించేందుకు రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎన్.బైరెన్ సింగ్ సరిహద్దు రోడ్డు సంస్థ అధికారులతోనూ, రాష్ట్ర పోలీసులు, హోంశాఖతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి తన ఎక్స్(ట్విట్టర్) ద్వారా తెలియజేశారు.

అత్యంత అవసరం.. మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో అక్కడి ప్రభుత్వానికి మయన్మార్ అక్రమ వలసదారుల చొరబాటు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో అక్కడ అమలులో ఉన్న స్వేచ్ఛాయుత రాకపోలను వెంటనే నిలిపివేసి సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం గురించి కేంద్రాన్ని కోరగా 60 కి.మీ. వరకు కంచెను వేయడానికి కేంద్రం సుముఖంగా ఉన్నట్లు తెలిపారు సీఎం బైరెన్ సింగ్. ఆదివారం సరిహద్దు రోడ్డు సంస్థ అధికారులతోనూ, రాష్ట్ర హోంశాఖతోనూ జరిగిన చర్చల్లో ఈ కంచెను నిర్మించే విషయమై ఒక నిర్ణయానికి వచ్చామని అక్రమ చొరబాట్ల తోపాటు మాదకద్రవ్యాల రవాణా కూడా జోరుగా జరుగుతున్న నేపథ్యంలో 70 కి.మీ. మేర కంచె నిర్మాణం ఇప్పుడు అత్యంత ఆవసరమని తెలిపారు.

స్వేచ్ఛాయుత రాకపోకలు.. మణిపూర్ మయన్మార్ సరిహద్దులో అమలులో ఉన్న స్వేచ్ఛాయుత రాకపోకల కారణంగానే రాష్ట్రంలో అల్లర్లు చెలరేగాయని అత్యధికులు అభిప్రాయపడుతున్న కారణంగా ఈ రాకపోకలను తక్షణమే నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు సీఎం. స్వేచ్ఛాయుత రాకపోకల నిబంధన ప్రకారం ఇటు వారు అటువైపు గానీ అటు వారు ఇటువైపు గానీ 16 కిలోమీటర్లు వరకు ఎటువంటి ఆధారాలు లేకుండా స్వేచ్ఛగా తిరగవచ్చు.

తప్పనిసరి.. మయన్మార్ దేశం భారతదేశం సరిహద్దులో 1600 కి.మీ. సరిహద్దును పంచుకుంటుండగా అందులో మణిపూర్లోని ఐదు జిల్లాలు మయన్మార్‌తో మొత్తంగా 390 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటున్నాయి. ఖర్చు తోపాటు అక్కడి స్థితిగతులు అనుకూలంగా లేనికారణంగా మొత్తం సరిహద్దు అంతటా కంచె వేయడం కష్టమైతే ఎక్కడైతే అక్రమ వలసలు ఎక్కువగా జరుగుతున్నాయో అక్కడ మాత్రమే కంచె వేస్తే సమస్యకు కాస్తైనా పరిష్కారం దక్కుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కారణంగానే మొదటి 70 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం ఆవసరమని నిర్ణయించారు.

మణిపుర్లో మే 3 జాతుల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. ఆ అల్లర్లలో సుమారు 175 మందికి పైగా చనిపోయారు. వందల మంది గాయపడ్డారు.

# గుజరాత్‌లో కూలిన వంతెన..

గాంధీనగర్, సెప్టెంబర్ 24 : గుజరాత్ రాష్ట్రంలో సురేంద్రనగర్ జిల్లాలో ఘోరం జరిగింది. వస్తాడి ప్రాంతంలో ఆదివారం పాత వంతెన కూలిపోయింది. దీంతో డంపర్, మోటార్ సైకిళ్లతో సహా పలు వాహనాలు వంతెన కింద ప్రవహిస్తున్న నదిలో పడిపోయాయి. వాహనాలతో పాటు ప్రయాణికులు నదిలో పడిపోయారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో 10మంది గల్లంతయ్యారు. ఇందులో నలుగురిని సురక్షితంగా రక్షించగా.. మిగిలిన ఆరుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, ప్రభుత్వ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. జిల్లా కలెక్టర్ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి, చురు ప్రాంతాన్ని ఈ వంతెన కలుపుతుంది. వంతెన నిర్మాణం జరిగి 40 ఏళ్లైందని తెలిపారు. వంతెనపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించినప్పటికీ, డంపర్ వెళ్లేందుకు ప్రయత్నించడంతో వంతెన కూలిపోయినట్లు తెలుస్తోందని తెలిపారు. ఈ వంతెనను ఇప్పటికే రోడ్డుభవనాల శాఖకు అప్పగించామని కొత్త నిర్మాణానికి అనుమతి కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు.

# కెనడాలోనే ఖలిస్తాన్ ఏర్పాటు చేయండి

- ట్రూడోకు వ్యతిరేకంగా ఆందోళన



ఒట్టావా, సెప్టెంబర్ 24 : ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కెనడా, ఇండియాల మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తతలకు దారి తీసింది. దీనిపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఇండియా ఏజెంట్ల ప్రమేయం ఉందని ఆరోపించాడు. ఇదే కాకుండా కెనడాలోని భారత సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించారు. దీనికి ప్రతిగా భారత్ కూడా కెనడియన్ దౌత్యవేత్తను 5 రోజుల్లో దేశం వదిలి వెళ్లాలని ఆదేశించింది. కెనడా ఆరోపణలు అసంబద్ధమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలుగా, కెనడా ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని ఇండియా ధ్వజమెత్తింది. ఇదిలా ఉంటే జస్టిన్ ట్రూడోకు వ్యతిరేకంగా యునైటెడ్ హిందూ ఫ్రంట్ ఆదివారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపింది. ఖలిస్తాన్ వేర్పాటువాదులకు మద్దతుగా ట్రూడో వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుపట్టారు. ''కెనడాలోనే ఖలిస్తాన్ ఏర్పాటు చేయాలి అని ట్రూడోకు సూచించారు. కెనడా ప్రధాని నిజంగా ఖలిస్తానీలను ప్రేమిస్తే, కెనడాను విభజించి ఖలిస్తాన్ దేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదు..? అని ప్రశ్నించారు. దాన్ని మొదటగా మేమే గుర్తిస్తామని యునైటెడ్ హిందూ ఫ్రంట్ ప్రెసిడెంట్ భగవాన్ గోయల్ అన్నారు. ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూను ఇండియాకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గురుపత్వంత్ సింగ్ పన్నూ నిషేధిత సిక్ ఫర్ జస్టిస్( ఎస్ఎఫ్‌జే) సంస్థకు చీఫ్‌గా ఉన్నాడు. ఇదే కాకుండా ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ, అమిత్‌షా, జైశంకర్, అజిత్ దోవల్లపై బెదిరింపుకలు పాల్పడ్డారు. ఇటీవల కెనడియన్ హిందూలు కెనడాను విడిచిపెట్టి భారత్‌కి వెళ్లాలని వార్నింగ్ ఇవ్వడం కూడా చర్చనీయాంశం అయింది.

# వందే భారత్ రైలుకు స్వాగతం పలికిన ఎంపి

కర్నూలు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేశంలో ఈరోజు 9 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభించగా అందులో ఒకటి కర్నూలుకు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్)కు కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ ఘన స్వాగతం పలికారు.ఆదివారం కర్నూలు సిటీకి చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్)కు ఘన స్వాగతం పలికిన కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ కర్నూలు శాసనసభ్యులు హాఫిజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య, బిజెపి పార్టీ నాయకులు తదితరులు.పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఈరోజు భారతదేశంలో ఢిల్లీ నుండి వర్చువల్ విధానం ద్వారా 9 రైళ్ళను ప్రారంభించడం జరిగిందని అందులో రెండు రైళ్లు మన ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్) కర్నూలు మీదుగా వెళ్లడం వల్ల చాలా సంతోషమని వ్యక్తము చేశారు, గత 75 సంవత్సరాలుగా భారతదేశంలో జరిగిన తప్పులను సవరిస్తున్నందుకు భారత ప్రధానికి ధన్యవాదాలు అన్నారు, వందే భారత్ రైలు కర్నూలు మీద నడిచేలా అవకాశం కల్పించిన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి కర్నూల్ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మన కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ అభివద్ధి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి వల్ల ఈరోజు మన రాష్ట్రం గుండా రెండు వందే భారత్ ఎక్ప్రెస్ రైలు ప్రారంభమైనయని, అదేవిధంగా సికింద్రాబాద్ నుండి కర్నూలు మీదుగా వైజాగ్ వెళ్లేలా ఒక వందే భారత్ ఎక్స్ ప్రెస్ నడిచేలా ఎంపీ కృషి చేయాలన్నారు. కర్నూలు నుండి నంద్యా లకు ఒక రైల్వే ట్రాక్ ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందన్నారు. కావున ఈ సౌకర్యాన్ని కలిగించేలా మన ఎంపీ కృషి చేయాలని సభా ముఖంగా కోరారు. కర్నూలు శాసనసభ్యులు హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కషి వల్ల ఈరోజు మన కర్నూల్ సిటీ నుండి వందే భారత్ ఎక్ప్రెస్ రైలు నడవడం చాలా సంతోషమని ఈ సౌకర్యం కల్పించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కర్నూల్ ప్రజల తరపున కతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు, కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బి. వై. రామయ్య మాట్లాడుతూ కర్నూలుకు ఈ రైలు రావడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఈ రైలు ఉద్యోగస్తులకు చాలా అనుకూలంగా ఉంటుంది అని అన్నారు. ప్రధానమంత్రి మరియు రాష్ట్రముఖ్యమంత్రి కృషి వలన కర్నూలు రైల్వే స్టేషన్ ను విమానాశ్రయం లాగా ఏర్పాటు చేశారని, డబల్ లైను ఎలక్ట్రిఫికేషన్ జరుగుతున్నదని, దూపాడు- నంద్యాల మరియు మంత్రాలయం- శ్రీశైలం లకు కూడా కొత్తగా రైలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆ విధంగా రైల్వే అధికారులు రిపోర్టులు పంపాలని కోరారు.భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి (స్పోక్స్ పర్సన్) డాక్టర్ వినూషా రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల ఈరోజు మన కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ ఎంతో ఆధునికరించబడిందని వారి కృషి వల్లనే మన రాష్ట్రం గుండా రెండు వందే భారత్ ఎక్ప్రెస్ రైలు ప్రారంభమైనందుకు నరేంద్ర మోడీకి కర్నూల్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.సీనియర్ డి ఈ ఈ తేజ మాట్లాడుతూ ఈ రైలులో స్లైడింగ్ డోర్లు, ఎమర్జెన్సీ లైట్లు, జి.పి.ఎస్ సిస్టం, మొబైల్ ఛార్జింగ్, ప్యాంట్రీ కారు, ఎమర్జెన్సీ ద్వారాలు, ఫైర్ డిటెక్షన్ ఎక్విప్మెంట్, ఎమర్జెన్సీ అలారం, డ్రైవరు - గార్డు సంభాషించుకోవడానికి సదుపాయము మరియు సంబంధిత రికార్డింగ్ , సుఖంగా కూర్చోవడానికి సీట్లు, సీట్లు పూర్తిగా తిరుగు సదుపాయం కలిగినవి మొదలగు ఏర్పాట్లతో సుఖవంతమైన ప్రయాణానికి కావలసిన అన్ని సదుపాయాలు పొందుపరిచి ఉన్న రైలు పూర్తి ఎయిర్ కండిషన్ సదుపాయము పొందుపరిచి ఉన్నది తెలిపారు.అనంతరం కర్నూలు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు నగర ప్రముఖులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పచ్చ జెండా ఊపి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ నగరపాలక కార్పొరేటర్లు, రైల్వే స్టేషన్ మేనేజర్, రైల్వే శాఖ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, వివిధ పాఠశాల విద్యార్థులు , ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.





## మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి సరైన సాధనం కరాటే సాధన

- దేశానికి ఉపయోగపడే క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడల్లో సాధన అవసరం
- ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ.



కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ని మించిన సాధనం మరొకటి లేదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలో కరాటే శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరాటే బెల్టు గ్రేడింగ్ మరియు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే బెల్టు గ్రేడింగ్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టుల ప్రధాన ప్రధానోత్సవంతోపాటు ప్రశంసా పత్రాలను డాక్టర్ శంకర శర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్లో సాధన చేయడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, అంకితభావం పెరిగి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. కరాటే సాధన వల్ల మనిషికి ఆత్మస్థైర్యంతో పాటు ఏకాగ్రత అంకితభావం అలవాటు పడతాయని చెప్పారు. కరాటే సాధన చేయడం వల్ల సుదీర్ఘంగా శ్వాస తీసుకోవడంతో పాటు యోగ, ప్రాణాయామం, శారీరక శ్రమ, మెడిటేషన్ లాంటి పలు రకాల ఆరోగ్యానికి ఉపయోగపడే అలవాట్లు అలబడతాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్లు, డిజిటల్ మీడియా వంటి వాటికి మితిమీరి అలవాటు పడిపోయారని, దీని వల్ల చిన్న వయసులోనే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న వయసులోనే ఉబకాయం వంటి సమస్యలు రావడం వల్ల బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయని వివరించారు. వీటి స్థానంలో విద్యార్థులు ఖాళీ సమయాల్లో క్రీడల్లో సాధన చేయడం వల్లశా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోను రాణించే అవకాశం మెండుగా ఉంటుందని చెప్పారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని, తల్లిదండ్రులు వీటిని గుర్తించి తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారుమ్ విద్యార్థులు పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మంచినీరు, పోషక విలువ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని ఆయన కోరారు .కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో ఎంతో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు నిరంతరం క్రీడల్లో సాధన చేయడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా ఉండటంతో పాటు ఆరోగ్యకరమైన జీవనా న్ని సాగించవచ్చని ఇది వారి ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులు చదువులో ఉన్న ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు మంచి సాధనంగా ఉపయోగపడతాయని, క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటములను సమానంగా చూసి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం అలవాటు పడుతుందని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వివరించారుమ్ ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకుడు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేసి విడుదల చేయాలి

- తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ పీపీ గంజాయి నాగముణి



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 24, (మనం న్యూస్): నారా చంద్రబాబు నాయుడు పై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఆర్థిక నేరగాడు జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంజాయి నాగముణి ఆరోపించారు. నందికొట్కూరు పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట ఆదివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా సామూహిక నిరాహార దీక్షలు 12వ రోజు నియోజకవర్గ తెదేపా వడ్డెర నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నందికొట్కూరు ఇంచార్జ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంజాయి నాగముణి, నంద్యాల పార్లమెంటు తెదేపా ఇంచార్జ్ మండ్ర శివానందరెడ్డి సోదరుడు సురేంద్ర నాథ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంజాయి నాగముణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అక్రమ కేసులు పెట్టి రిమాండ్కు తరలించడం కరెక్ట్ కాదన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని పోలీసులను వారి స్వార్థానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను ముఖ్యమంత్రి జగన్ కాలవస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలే భూస్థాపితం చేస్తారని వివరించారు. ప్రజలు ఎవరు జగన్మోహన్ రెడ్డి పాలనకు సానుకూలంగా లేరని ఇప్పటికే చంద్రబాబును అక్రమ అరెస్టుతో రాష్ట్ర ప్రజలందరూ తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మిడ్తూరు మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, మరియు నియోజకవర్గ వడ్డెర నాయకులు రవీంద్రబాబు, శ్రీను, శంకర్, ఎల్లా పుల్లయ్య, వెంకటయ్య, జమ్ములయ్యా, ఈరన్న, మద్దిలేటి, ఉదయ్, సురేష్, వెంకటశివుడు, లక్ష్మన్న, పట్టణ నాయకులు ఐ టిడిపి ముర్తుజావలి, మోహన్, రాజు, రాజన్న, రగడ, వహీద్, రామ్మోహన్ రెడ్డి, నాగేంద్ర, నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## అత్రితనయ గౌడ్ పుట్టినరోజు అంటే మాకు పండుగ రోజే

- అత్రితనయ గౌడ్ యూత్



కౌతాళం సెప్టెంబర్ 24, (మనం న్యూస్ ) : కౌతాళం మండల పరిధిలోని బదినేహాల గ్రామంలో వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అత్రితనయ గౌడ్ జన్మదిన వేడుకలు గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆవరణంలో అందరి సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది. అత్రి గౌడ ఇలాంటి పుట్టినరోజులు ఆయన మరెన్నో జరుపుకోవాలని, అలాగే ఆయురారోగ్య సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఉండాలని మరియు భవిష్యత్తులో మంచి మంచి పదవులు పొందాలని అందరి తరపున మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు అని వారు తెలియజేశారు. అనంతరం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉండే వారికి భోజనాలు ఏర్పాటు చేసి వడ్డించడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో పుట్టిన నాయకుడు మా ఆత్రేతనయ గౌడ్ అని నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు మా అత్రి తనయ గౌడ్ అని వారు తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ధైర్యం చెప్పే మా నాయకుడు అత్రి తనయ గౌడ్ అని తెలిపారు నిజంగా చెప్పాలంటే ఆయన పుట్టిన రోజు మాకు ఒక పండగ రోజు అనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరహాల్ ఏకాంబరం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కుంటనహాల్ సిద్ధ రామన్న గౌడ్,మహేష్ స్వామి,షారుద్దీన్, గని, రొడూరు పాండురంగారెడ్డి, అత్రి గౌడ్ యూత్ పాల్గొన్నారు.



## చక్కగా చదువులు రావాలంటే వినాయకుడిని భక్తి ప్రపత్తులతో పూజించాలి

- మాతశక్తి నగర కన్వీనర్ శ్రీమతి భార్గవి



కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : ఎప్పుడూ ఆదిపూజలందుకునే గణేషుడు వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం శాస్త్రవిధి ఐతే చదువుకునే పిల్లలు మరీ ముఖ్యంగా ఆ గణేషుని పూజించడం అత్యావశ్యకం ఎందుకంటే వినాయకుని రూపంలో అత్యంత దైవిక, ఆధ్యాత్మిక, సామాజిక అంశాలు మిళితమై ఉన్నాయి...చిన్న కళ్ళు స్ఫూర దృష్టికి, పెద్ద చెవులు సూక్ష్మ గ్రాహ్యానికి, బానపొట్ట అన్ని విషయాలను సంగ్రహించి డానికి, తొండం విశేష కార్యాలు చేయడానికి ఇలా ఎన్నో రకాల విశేషాలతో కూడిన గణేశ విగ్రహాన్ని పూజించడంతో విశేషంగా ఆ శ్రీ గణేశుడి కపవల్ల విద్యాబుద్ధులు వస్తాయని విశ్వ హిందూ పరిషత్ కర్నూలు నగరంలో మాతశక్తి విభాగం ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రఖండలోని శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయం,శరీన్ నగర్లో విజ్ఞాన వికాస్ బాలసంస్కార కేంద్రం బాలబాలికలతో '' గరిక '' పూజ(దూర్వాయుగ్మ పూజ) అనంతరంమాతశక్తి నగర కన్వీనర్ శ్రీ మతి భార్గవి తెలియజేశారు. తరువాత నైవేద్యం చేసిన కుడుములు ప్రసాదంగా విద్యార్థులకు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో 60 మంది బాలసంస్కార కేంద్రం పిల్లలు,భక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- 30 గృహాలకు ఒక తెదేపా గృహ సారథి నియామకం




హోళగుంద, సెప్టెంబర్ 24,మనం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కషి చేయాలని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు హోళగుంద మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి 30 గహాలకు ఒక గహ సారధిని నియమిస్తున్నామని అన్నారు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గహసారథులు ప్రజలకు తెలపాలని గత తెలుగుదేశం ప్రభుత్వం చేసినా అభివద్ధిని మరియు ఇటీవల అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేని ఫెస్టోని ప్రజలకు వివరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ ఐ టీడీపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర కార్యదర్శి హనుమంతు సి.బి.ఎన్ ఆర్మీ మోహిన్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




మహానంది, సెప్టెంబర్ 24, మనంన్యూస్ : ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి ఆర్య భవన్ హెటల్ సమీపంలో ఆంజనేయ పురం గ్రామానికి చెందిన యాలగాని వెంకటరమణ (47) అనే వ్యక్తి మతి చెందినట్లు తెలిపారు. సొంతపనుల నిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మతుడు అక్కడికక్కడే మతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.

## ప్రాథమిక విద్య నిర్వీర్యం




ఆదోని, సెప్టెంబర్ 24, మనం న్యూస్ : ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్ర విమర్శించారు. ఆదివారం ఎస్టియు డివిజన్ స్థాయి సమావేశం స్థానిక ఎస్టీయు భవన్లో ఎస్టియు సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్ శాస్త్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో సబ్జెక్టు టీచర్స్ విధానంతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహించారు. ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ల సంఖ్యను తగ్గించే దురుద్దేశంతో ప్రభుత్వం విధానానికి ఒడిగట్టడం దారుణం అన్నారు. మూడు, నాలుగు,ఐదు తరగతులను ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలకు తరలించడంతో భవిష్యత్తులో ప్రాథమిక స్థాయి బడులు ఉండే పరిస్థితి కనిపించడం లేదని ఆరోపించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాసులు, నాగప్రసాద్, బసవరాజు, హనుమన్న, శ్రీనివాసులు, జ్యోతి మూర్తి, తిమ్మప్ప, నారాయణ పాల్గొన్నారు.

## ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి: బీఎస్పీ



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : నోట్ల రాజ్యాన్ని కూలుద్దాం ఓట్ల రాజ్యాన్ని సాధిద్దామని బీఎస్పీపార్టీ నంద్యాల అధ్యక్షుడు మహేంద్ర జిల్లా ఇన్చార్జి లాజరు నియోజకవర్గ ఇన్చార్జీలు ఎల్ స్వాములు నాగన్నలు పిలుపునిచ్చారు.మండలాల్లో ప్రతి ఆదివారం బైకు ర్యాలీలు నిర్వహించాలని బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు జూపాడు బంగ్లా తంగడంచ మండ్లెం తర్తూరు గ్రామాలలో మండల అధ్యక్షుడు రాజు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు అందుకు విరుద్ధంగా అగ్రకుల మనువాద పార్టీల నాయకులు అక్రమంగా సంపాదించిన నోట్లతో పేద ప్రజల ఓట్లను కొనుగోలు చేసి అధికారుల్లోనికి వచ్చి అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరచిన ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా పరిపాలిస్తూ సామాజికంగా ఆర్థికంగా బహుజనులను మరింత వెనుకబాటుకు గురిచేస్తున్నారు ఈ అగ్రకుల నాయకులు. బాబాసాహెబ్ పేర్కొన్న దేవాలయం లాంటి చట్టసభల్లో వీళ్ల దయాళ్లాగా తిష్ట వేసి తమ తమ కులాలకు మాత్రమే లబ్ధి పొందే విధంగా పాలన కొనసాగిస్తున్నారు.బహుజన సమాజాన్ని అణిచివేస్తూ అభివద్ధికి ఆమడ దూరంలో ఉండేటట్లు చేస్తున్నారు .ఇలాంటి అగ్రకుల మనువాద పార్టీలకు బుద్ధి చెప్పాలంటే నోట్ల రాజ్యాన్ని కూల్చి ఓట్ల రాజ్యాన్ని సాధించాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి బీఎస్పీ పార్టీనీ గెలిపించాలని పిలుపునిచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని (చిన్న తిరుపతి) దర్శించుకున్న ఎమ్మెల్యే



పత్తికొండ, సెప్టెంబర్ 24, మనం న్యూస్: ఏ లూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల మండలంలోని ద్వారక తిరుమల వెంకటేశ్వర స్వామి (చిన్న తిరుపతి)లో ఆదివారం పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ స్వామివారిని దర్శించు కున్నారు దర్శనం అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఆలయ వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించి ఆశీర్వచనం అందజేశారు.

## కురువల ఐక్యత చాటుదాం

● శశికళ కృష్ణమోహన్



ఆస్పరి, సెప్టెంబర్ 24. మనం న్యూస్: రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో కురువల సత్తా చాటాలని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణ మోహన్ అన్నారు. శనివారం ఆస్పరి సమీపంలోనే రామ తీర్థంలో ఏర్పాటుచేసిన కురువల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో దాదాపుగా 60 వేల ఓటరు జనాభా ఉన్న అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నమన్నారు. కురవలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం మరియు పార్టీలు నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరమని సమస్యలను అన్ని పార్టీల నాయకుల దష్టికి తీసుకెళ్లిన పెడచెవునా పడుతున్నారని అన్నారు. మదాసిమదారి కురువ ఎస్సి సర్టిఫికెట్లు జారీ చేయాలని బీరప్ప స్వామి పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని, గోరవయ్యలకు కళాకారుల పింఛన్ వర్తింపజేయాలని, కులవత్తి గొర్రెల కాపరులకు ప్రమాద బీమా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కలిపించి చట్టసభలోకి అవకాశం కల్పించాలని కోరారు. త్వరలో జరగబోయే ఆలూరు నియోజకవర్గంలో మదాసి మదారి కురువ మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోనాయకులు పాల్గొన్నారు.

## గుంతలు తీశారు వదిలేశారు

● ప్రమాదాలకు నిలయంగా మారిన కే జి రోడ్డు

● ఆదివారం ప్రాణాపాయం నుండి బయటపడ్డ ఇద్దరు పిల్లలు



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : కేజీ రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేస్తామని అప్పుడు కాదు ఇప్పుడంటూ కాంట్రాక్టర్ అత్యుచ్ఛాహంతో రోడ్డు వెడల్పు కొరకు గుంతలు తవ్వారు. తవ్వి నెలరోజులు అవుతున్నప్పటికి ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేదు. కాంట్రాక్టర్ నీర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదం పొంచివుంది. ఆదివారం ఇద్దరు చిన్నారులు ఆ గుంతలో పడి ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. పట్టణంలోని కేజీ రహదారిలో రోడ్డు వెడల్పు కొరకు గుంతలు తవ్వారు. మున్నాళ్లకు వదిలేశారు. దీని వల్ల ప్రజలు, వాహన చోదకులు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆదివారం ఉదయం ఇద్దరు చిన్నారులు కేజి రహదారిలో రబ్బానీ కాంప్లెక్స్ సమీపంలో బైక్ పై వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా వస్తున్న కారును తప్పించబోయి రోడ్డు వెడల్పు కొరకు తీసిన గుంతలో పడ్డారు. ఈ ప్రమాదంలో చిన్నారులకు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.

## శ్రీ మఠంలో కన్నడ సినీనటి హరి ప్రియ



మంత్రాలయం, సెప్టెంబర్ 24, (మనం న్యూస్ : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఆదివారం కన్నడ ప్రముఖ సినీ నటి హరి ప్రియ దంపతులు మంత్రాలయం వచ్చారు. వారికి మఠం అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శేష వస్త్రము, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పెట్టేలా ప్రోత్సహిస్తున్నాం : టిజి భరత్

కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : కర్నూలులో మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే పెట్టేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నామని కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ టిజి భరత్ అన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆయన దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ మట్టి వినాయకుడి విగ్రహాలు అంటే దేశ వ్యాప్తంగా మన కర్నూలు నగరమే గుర్తొచ్చేలా చేయాలన్నది తనకల అన్నారు. అందుకే తమ టీజీవీ సంస్థల తరుపున కర్నూలు నగరంలో 7200 మట్టి విగ్రహాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 205 కి పైగా వినాయక విగ్రహాలకు రూ. 7500 చొప్పున ఒక్కో విగ్రహానికి విరాళం ఇచ్చానన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగరంలోని పెద్ద మార్కెట్లో ఏర్పాటు చేసిన 56 అడుగుల మట్టి వినాయకుడి విగ్రహం నగరానికి ఎంతో ప్రత్యేకమన్నారు. అందుకే ఈ విగ్రహం ఏర్పాటు చేసిన లక్ష్మీ నరసింహ స్వామి వినాయక భక్త కమిటీకి తమ టీజీవి సంస్థల తరుపున రూ. 1 లక్ష విరాళం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసే వారికి భవిష్యత్తులో తమ సంస్థల తరుపున విరాళం కూడా ఎక్కువగా అందజేసి ప్రోత్సహిస్తామని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# 29న విజయవాడలో జరిగే మహాధర్నాకు దళితులంతా పెద్ద సంఖ్యలో తరలి రావాలి



గోనెగండ్ల, సెప్టెంబర్ 24. (మనం న్యూస్) : కల్లబొల్లి మాటలు మాని నిరుపేదలైన దళితులకు రెండు ఎకరాల భూమి పంపిణీ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం కెవిపిఎస్, వ్య.కా.సం ఆధ్వర్యంలో దేశంలో , రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, దళితుల ఆత్మగౌరవం, ఉపాధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, కాటికాపరులు, డప్పు, చర్మకారులు బతుకు భద్రతకై రాష్ట్రవ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దళితులు ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని యాత్రలో పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, వ్య.కా.సం జిల్లా నాయకులు తిమ్మన్నలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పార్టీలు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాల కు నిరసనగా ఈనెల 29వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమానికి మండలంలోని దళితులంతా పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అలాగే అంటరానితనాన్ని నిర్మూలించాలని, 41 సి ఆర్ పి సి బెయిల్ రద్దు చేయాలని, జస్టిస్ పున్నయ్య సిఫార్సులు అమలు చేయాలని, డప్పు కళా కారులకు, చర్మకారులకు 5000 పెన్షన్ మంజూరు చేయాలని, కాటి కాప రులను గుర్తించి, వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌కు, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించి వారి ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టాలన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు రెండు ఎకరాల భూమిని పంచి, దళితులను ఆర్థికంగా అభివద్ధి చేసే దిశ గా ప్రభుత్వాలు కషి చేయకుండా కల్లబొల్లి మాటలు చెప్పడం ఆపాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమికోసం, భుక్తి కోసం, హక్కుల అమలు కోసం ఈ నెల 29న విజయవాడలో జరిగే మహా ధర్నాకు వ్యవసాయ కార్మికులు, డప్పు కళాకారులు, కాటికాపరులు, చర్మకారులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మారేష్, మాజీ మండల కార్యదర్శి దేవదాస్, డప్పు కళాకారులు చిన్న దస్తగిరి, రంగన్న, చిన్న దేవన్న, నాగేష్, సంటేన్న, అధాము. కాటికాపర్ల సంఘం నాయకులు మల్లికార్జున, కన్నయ్య, చిన్నస్వామి, అరుణ్ రాజు ఏపీపీఎస్ మండల అధ్యక్షులు మాదన్న, మాల మహానాడు మండల అధ్యక్షులు సల్వాది మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## దామాషా పద్ధతిలో పార్టీలో టికెట్లు కేటాయించాలి

● ఎన్. వెంకట రామరాజు, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య



మంత్రాలయం, సెప్టెంబర్ 24. మనం న్యూస్ : బ్రాహ్మణులు రాజకీయ రంగంలో ప్రాధాన్యత వహించాలని,వివిధ పార్టీలు దామాషా పద్ధతిలో రానున్న ఎన్నికల్లో ప్రాధాన్యతతో టికెట్లు కేటాయించాలని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు ఎన్. వెంకట రామరాజు కోరారు. ఆదివారం స్థానిక చంద్రిక భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆశిస్సులతో ఈ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీల వారు దామాషా పద్ధతిలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని సంక్షేమ పథకాలతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రాజధానిలో జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవనం కోసం స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించాలని. అన్ని జిల్లాల్లో ఉన్న బ్రాహ్మణులను సమస్యలు గుర్తించి కార్యవర్గంతో కలసి సహకారాలు అందించాలని, త్వరలో మహిళా విభాగం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రధాన ఇసుక పల్లి కామేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుడ్రదోన వాసుదేవరావు ,క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ కొత్తపల్లి అజయ్ కుమార్, న్యాయ విభాగ కన్వీనర్ నారాయణరావు, రాజకీయ వ్యవహారాల కన్వీనర్ పసుపుల మురళి కష్ణ, యువజన విభాగ అధ్యక్షులు వేదం హరిప్రసాద్, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మంకాల కష్ణ కాంత్ శర్మ, కర్నూలు జిల్లా అధ్యక్షులు కరణం వసంత్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి ఎంకె నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు, యువజన విభాగ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే.. చంద్రబాబు అరెస్టు

● జైలులోచంద్రబాబుకు ప్రాణహాని ఉంది

● భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని ఓటు వేయండి

● మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





మంత్రాలయం, సెప్టెంబర్ 24. మనం న్యూస్ : రాజకీయ కక్షతోనే తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు జగన్ ప్రభుత్వం అరెస్టు చేయించిందని తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కా రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు కోట్ల పాల్గొని సంఘీభావం తెలిపారు. ముందుగా కురుబల ఆరాధ్య దైవమైన కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి,అక్కడ నుండి ర్యాలీతో దీక్ష శిబిరానికి చేరుకొని. దీక్షలో కూర్చున్న బాబుతో మేము అంటూ ఎత్తున తరలివచ్చిన కురుబ,కురుమలు నేతలకు మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కతజ్ఞతలుతెలిపారు. అనంతరం మాట్లాడుతూ జగన్ పాలన వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని, జగన్ జైలు జీవితం గడిపినందుకు ఆ మరకను చంద్రబాబుకు అంటించడానికే కుట్రపూరితంగా తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని మండిపడ్డారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నీచుడని అధికారం కోసం అయినవాళ్లను అంత మొందించడానికి కూడా వెనుకాడడని, జైలులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రాణహాని ఉందని వెంటనే విడుదల చేయాలన్నారు. చంద్రబాబు పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఐటిగా మారిస్తే..! జగన్ మాత్రం సహజ వనరులను దోపిడి చేసి రాష్ట్రాన్ని లూటీ చేశారని ఎద్దేవా చేశారు. జగన్ చిన్నాన్న మాజీ మంత్రి, వై.యస్. వివేకానంద రెడ్డి హత్యా కేసులో.. ఏ 8 గా ముద్దాయిగా ఉన్న కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే కర్నూలులో పోలీసు బలగాలు అడ్డుకున్నారని, జగన్ చట్టాన్ని తన చుట్టంగా మార్చుకున్నారని పోలీసు వ్యవస్థ జగన్ సర్కార్‌కు దాసోహంగా మారిందని ఆవేదన చెందారు. చంద్రబాబుకు హాని జరిగితే జగన్ బాధ్యత వహించక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా మూడు ముక్కలుగా విభజించి పిచ్చి తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నాడని మండిపడ్డారు.కర్నూలు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లైన వేదవతి, గుండ్రెవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.2024 ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేయడం ఖాయమని, టిడిపి కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీల కురాలు శివ బాల, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి, రైతు సంఘ ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మండల అధ్యక్షులు పన్నాగ వెంకటేష్, స్వామి ఎమ్మిగనూరు నియోజకవర్గం టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరి కోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మంత్రాలయం టిడిపి నాయకులు అశోక్ రెడ్డి మాలపల్లి చావిడి వెంకటేష్ , అమర్నాథ్ రెడ్డి కష్ణ మోహన్ రెడ్డి, విజయరామరెడ్డి వట్టప్ప నరసింహ, కౌతాళం మండల నాయకులు, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎటమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు కె. తిమ్మాపురం కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు కాంట్రాక్టర్లపైన కలెక్టర్ చర్యలు తీసుకోవాలి



జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలం నందలి తత్తూరు గ్రామ పొలిమేరలో మొక్కజొన్న పంటను నేషనల్ హైవే అధికారులు పంట చేతికి వచ్చే సమయంలో ఉదయం 5 గంటల సమయంలో కే జెసిబి లతో పంటను చెడగొట్టడం జరిగింది విషయం తెలుసుకున్న రైతులు ఆందోళనకు దిగడంతో వామపక్ష రైతు సంఘాల నాయకులు రైతులతో కలిసి జెసిబిలను అడ్డుకోవడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ మహాసభ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు ఫకీర్ సాహెబ్ బి రాజు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు అరకొర వర్షాలతో పంటటలను సాగు చేశారని పంటలు చేతికొచ్చే సమయంలో రైతులకు కౌలు రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా నోటీసులు ఇవ్వకుండా పంటలు చెడగొట్టడం బాధాకరమన్నారు తక్షణమే నేషనల్ హైవే అధికారులు కాంట్రాక్టర్ పై న జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ మధ్యకాలంలోనే నందికొట్కూరు మండలంలోని రైతులు నేషనల్ హైవే కాంట్రాక్టర్లు అడ్డుకున్నారని ఆర్డీవో నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చి పంట కోత కోసే వరకు నిలుపుదల చేస్తామని చెప్పారన్నారు కానీ కాంట్రాక్టర్లు దుర్మార్గంగా రైతుల పంటలను నాశనం చేయడంతో ఒక ఎకరాకు పెట్టుబడి 20 వేల రూపాయలు ఖర్చు వస్తుందని గుత్తా 15వేల రూపాయలు తీసుకొని మొత్తంగా 50 వేల రూపాయలు ప్రైవేట్ అప్పులు తెచ్చి ఖర్చు చేయడం జరిగిందన్నారు వారి పరిస్థితి భార్యల తాళిబొట్టు తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి పెట్టారన్నారు ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కౌలు రైతుల ను ప్రభుత్వము ఆదుకోకపోతే వారికి ఆత్మహత్యలు తప్పు అన్నారు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి పంట కోసే వరకు హైవే రోడ్డును నిలుపుదల చేయాలని కోరారు లేకపోతే రైతులకు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాలకష్ణ నందికొట్కూరు రైతు సంఘం ఉపాధ్యక్షులు మాసూంబాబు రైతులు మధు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలి

● ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన విజ్ఞప్తి



కర్నూలు, సెప్టెంబర్ 24, (మనం న్యూస్ ) : ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26 వ తేదిన జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ కష్ణ కాంత్‌తో కలిసి రాంభొట్ల దేవాలయము, వినాయక ఘాట్, జొహరాపురం సమీపంలో కేసీ కెనాల్ గేట్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం నీటి ఎద్దడి ఉండడం వల్ల కేసి కెనాల్‌లో దాదాపు 8 అడుగుల నీరు ఉండేలా నీటిని వదులుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటగా రామ్ బొట్ల దేవాలయంలో ప్రతిష్టించిన విగ్రహాన్ని, ఓల్డ్ టౌన్ నుండి వినాయక. విగ్రహాలు వచ్చే రహదారిని పరిశీలించారు. రహదారి పొడవున ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ కావలసిన విధంగా లైట్లు, త్రాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటూ క్రేన్ల సహాయంతో నిమజ్జన కార్యక్రమము వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి 120 మంది గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్ లను ఘాట్ వద్ద ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని అదేశించారు. కేసి కెనాల్ లో నీటిని 8 అడుగులు ఉండేలా, జొహరాపురం దగ్గర ఉన్న కేసి కెనాల్ గేట్లను మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్ ఈ నిఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, నగర మేయర్ బి వై రామయ్య, కర్నూలు ఆర్డీవో హరి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఫిషరీస్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

● వాల్మీకి యువసేన వ్యవస్థాపకులు వినోద్ కుమార్



క్రిష్ణగిరి, సెప్టెంబర్ 24, మనం న్యూస్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించా ల్సిందే అని వాల్మీకి యువ సేన వ్యవస్థాపకులు వినోద్ కుమార్అన్నారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరి పట్టణంలోఆదివారంగ్రామాల వారీగా వాల్మీకి యువసేన వ్యవస్థాపకుడు వినోద్ కుమార్ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలోఅయన మాట్లాడుతూ ఎటువంటి కులవత్తి లేని వాల్మీకులకు ఎస్టి దా ఇవ్వాలని అన్నారు. వాల్మీకుల ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి ఉధతం చేయుట కు గ్రామాల వారిగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే కర్నూలు జిల్లా, క్రిష్ణగిరి మండలం, కోయిలకొండ చిట్యాల గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసమని తెలిపారు.ఏపీలో ఏక సభ్య కమిషన్ ఆధారంగా వాల్మీకుల విధివిధానాలు తెలుసుకొని ఏపీ ప్రభు త్వం అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చే రుస్తూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన జగన్ సర్కార్ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేటికీ జగన్ సర్కార్ కేంద్ర ప్రభుత్వంపై ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదుఅని మం డిపడ్డారు. నిమ్మకు నీరెక్కినట్లుగా వైసీపీ ప్ర భుత్వంవ్య వహరిస్తుంది అన్నారు.ఇలానే కొనసాగితే గతంలో టిడిపి ప్రభుత్వం కు పట్టిన గతే వైసీపీ ప్రభుత్వానికి పడు తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై వైసీపీ ప్రభు త్వం ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో వాల్మీకుల ఎస్టి బిల్లు ఆ మోదం పొందే విధంగా కషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో వాల్మీకి యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు శేష శ్రీ నివాసులు, రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు రంగనాయకులు, కష్ణగిరి మండల నాయకులు, కోయిలకొండ, చిట్యాల వాల్మీకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



PLAYER OF THE MATCH
SHREYAS IYER

## ఆసీస్ ఘోర పరాజయం.. సిరీస్ భారత్ కైవసం!

రెండో వన్డేలో భారత జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో ఆస్ట్రేలియాను 99 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. అశ్విన్, జడేజా మూడేసి వికెట్లతో చెలరేగడంతో 400 పరుగుల భారీ ఛేదనలో ఆసీస్ 217 రన్స్‌కే పరిమితమైంది. ఈ విజయంతో, మరో మ్యాచ్ ఉండగానే టీమిండియా సిరీస్ కైవసం చేసుకుంది. ఆసీస్ బ్యాటర్లో డేవిడ్ వార్నర్(53), సియాన్ అబాట్(54) మాత్రమే రాణించారు. మొదట ఆడిన టీమిండియా 5 వికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. ఆసీస్ పేసర్లను ఉతికారసిన ఓపెనర్ శుభ్మన్ గిల్(104), శ్రేయస్ అయ్యర్(105) సెంచరీలతో చెలరేగారు. వీళ్లిద్దరూ రెండో వికెట్కు రికార్డు స్థాయిలో 200 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్(72 నాటౌట్) కెప్టెన్ కేఎల్ రాహుల్(52) దంచి కొట్టారు. దాంతో, 399 రన్స్ చేసింది. వన్డే ఫార్మాట్లో ఆస్ట్రేలియాపై టీమిండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. భారీ ఛేదనలో ఆసీస్ 9 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ప్రసిద్ కృష్ణ తన తొలి ఓవర్లోనే వరుస బంతుల్లో ఓపెనర్ మాథ్యూ షార్ట్(9), స్టీవ్ స్మిత్(0)లను ఔట్ చేశాడు. అయితే.. హ్యాట్రిక్ బంతికి లబూషేన్ ఒక పరుగు తీశాడు. 9వ ఓవర్ తర్వాత వాన పడింది. దాంతో, అంపైర్లు డక్వర్త్ లూయిస్ ప్రకారం ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను 33 ఓవర్లకు కుదించారు. ఆసీస్ లక్ష్యాన్ని 317 పరుగులుగా నిర్దేశించారు.

### అశ్విన్ జాదూ..

వాన తగ్గాక మళ్లీ ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా టకటకా మూడు వికెట్లు కోల్పోయింది. అశ్విన్ మొదట మార్నస్ లబూషేన్(27)ను బౌల్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో డేంజరస్ డేవిడ్ వార్నర్(53), జోష్ ఇంగ్లిస్(6)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో, ఆసీస్ 101 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కామెరూన్ గ్రీన్(19), అలెక్స్ క్యారీ(14) ఔటయ్యాక సియాన్ అబాట్(54), హేజిల్వుడ్ అసమాన పోరాటంతో స్కోర్ 200 దాటించారు.

INDIA WON BY 99 RUNS (DLS METHOD)

#INDvAUS

## 3 వేల సిక్సర్లు.. టీమిండియా వరల్డ్ రికార్డ్!



న్యూఢిల్లీ: వన్డే క్రికెట్లో టీమిండియా చరిత్ర సృష్టించింది. 50 ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక సిక్సు బాదిన జట్టుగా భారత్ రికార్డు కెక్కింది. ఆస్ట్రేలియా రెండో వన్డే సందర్భంగా టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్లో భారత బ్యాటర్లు మొత్తం 18 సిక్సు బాదడంతో 3000 సిక్సర్ల మైలురాయిని అందుకుంది. ఓవరాల్గా 3007 సిక్సులతో అగ్రస్థానంలో నిలిచింది. అంతర్జాతీయ వన్డేల్లో మరే జట్టు కూడా 3000 సిక్సర్ల మార్క్ అందుకోలేదు. భారత్ తర్వాత వెస్టిండీస్ 2953 సిక్సులతో రెండో స్థానంలో ఉండగా.. పాకిస్థాన్(2566), ఆస్ట్రేలియా (2476), న్యూజిలాండ్(2387), ఇంగ్లండ్(2032), సౌతాఫ్రికా (1947), శ్రీలంక(1779), జింబాబ్వే(1303), బంగ్లాదేశ్(959) జట్లు తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. వన్డే ఫార్మాట్లో ఆస్ట్రేలియాపై భారత్కు ఇదే అత్యధిక స్కోర్ కాగా.. 18 సిక్సు రెండో అత్యధిక సిక్సర్ల రికార్డుగా నిలిచింది. 2013లో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లోనే భారత బ్యాటర్లు 19 సిక్సర్లు బాదారు. ఇదే ఇప్పటి వరకు రికార్డుగా కొనసాగుతోంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 399 పరుగుల భారీ స్కోర్ చేసింది. శుభ్మన్ గిల్(97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సులతో 104), శ్రేయస్ అయ్యర్(90 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులతో 105) సెంచరీలతో చెలరేగారు. సూర్యకుమార్ యాదవ్ (37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సులతో 72 నాటౌట్) సునామీ ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ రాహుల్(38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 52) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 2 వికెట్లు తీయగా.. ఆడమ్ జంపా, జోష్ హాజెల్ వుడ్, సీన్ అబాట్ తలో వికెట్ తీసారు. భారత బ్యాటర్ల ధాటికి ఆసీస్ బౌలర్లు పోటాపడి పరుగులు సమర్పించుకున్నారు. గ్రీన్ అయితే 103 పరుగులు ఇచ్చుకున్నాడు. అనంతరం భారీ లక్ష్యఛేదనకు దిగిన ఆసీస్కు వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు ఓవర్లను కుదించారు. డక్వర్త్ లూయిస్ ప్రకారం 33 ఓవర్లలో 317 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇక ఆసీస్ 140 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా కొనసాగుతోంది. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు తీయగా.. ప్రసిద్ కృష్ణ, రవీంద్ర జడేజా రెండేసి వికెట్లు తీసారు.

## వార్నర్ బ్యాటింగ్‌పై పేలుతున్న సెటైర్లు!



ఇండోర్: ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ మరోసారి వార్తల్లో నిలిచాడు. భారత్తో రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేసిన వార్నర్.. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఎదుర్కొనేందుకు తన బ్యాటింగ్ శైలినే మార్చుకున్నాడు. లెఫ్టాండర్ అయిన వార్నర్.. అశ్విన్ బౌలింగ్ను ధీటుగా ఎదుర్కొనేందుకు రైట్ హ్యాండ్ బ్యాటింగ్ చేశాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 13వ ఓవర్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ప్రారంభానికి ముందే రైట్ హ్యాండర్గా గాడ్ తీసుకున్న వార్నర్.. మూడో బంతిని బౌండరీకి కూడా తరలించాడు. అయితే ఇదే ఓవర్ ఐదో బంతికి లబుషేన్ (27)ను ఔట్ చేసిన అశ్విన్.. మరుసటి ఓవర్ తొలి బంతికే వార్నర్ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఔటయ్యే బంతిని కూడా వార్నర్ రైట్ హ్యాండర్గా ఎదుర్కోవడం విశేషం. ఈ మ్యాచ్లో అశ్విన్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు వార్నర్ చేసిన ప్రయత్నం విఫలమైంది. వార్నర్ రైట్ హ్యాండ్ బ్యాటింగ్ చేయడంపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు పేలుతున్నాయి. 'ఇదేందయ్యా ఇది.. నేను ఏడ చూడలే' అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 399 పరుగుల భారీ స్కోర్ చేసింది. శుభ్మన్ గిల్(97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సులతో 104), శ్రేయస్ అయ్యర్(90 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులతో 105) సెంచరీలతో చెలరేగారు. సూర్యకుమార్ యాదవ్ (37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సులతో 72 నాటౌట్) సునామీ ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ రాహుల్(38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 52) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 2 వికెట్లు తీయగా.. ఆడమ్ జంపా, జోష్ హాజెల్ వుడ్, సీన్ అబాట్ తలో వికెట్ తీసారు. భారత బ్యాటర్ల ధాటికి ఆసీస్ బౌలర్లు పోటాపడి పరుగులు సమ ర్పించుకున్నారు. గ్రీన్ అయితే 103 పరుగులు ఇచ్చుకున్నాడు.

మనం సినిమా manamcinema

## విజయ్ దేవరకొండ సినిమా నుంచి తప్పుకున్న శ్రీలీల..!




మొన్నటి వరకు టాలీవుడ్‌లో బిజీయెస్ట్ హీరోయిన్ అంటే పూజానో, రష్మికనో అని అని చెప్పేవారు. కానీ ప్రస్తుతం శ్రీలీల పేరే వినబడుతుంది. నటనతో పాటు డ్యాన్సులు కూడా అదరగొట్టడంతో యూత్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంది. తెలుగువారు సైతం శ్రీలీల జపమే చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల చేతిలో దాదాపు అరడజనుకు పైగానే సినిమాలున్నాయి. అవి కూడా అశా మాశీ ప్రాజెక్ట్‌లు కావు. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు వంటి స్టార్లకు జోడీగా నటిస్తుంది. అంతేకాకుండా శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో యమ బిజీగా గడుపుతుంది. ఏ రోజు ఏ సినిమా సెట్‌లో సందడి చేస్తుందో ఎవరు ఊహించలేకపోతున్నారు. పెళ్లి సందడి సినిమా అంతో ఇంతో హిట్ అవ్వడానికి ముఖ్య కారణం శ్రీలీలే అనడంలో సందేహమే లేదు. ఇక గతేడాది చివర్లో వచ్చిన ధమాకా బ్లాక్ బస్టర్ అవడంలో ముఖ్య పాత్ర పోషించింది కూడా శ్రీలీలనే. ఇది సినీ విశ్లేషకులు సైతం అన్న మాటలే. నిజానికి రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేయడం ఎవరితరం కాదని చాలా మంది ఇండస్ట్రీలో అంటుంటారు. అలాంటింది కొన్ని సీన్లలో రవితేజనే డామినేట్ చేసింది అంటే మాములు విషయం కాదు. కాగా ఈ సినిమా తర్వాత శ్రీలీలకు తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. కాగా ఈ సినిమా తెచ్చిపెట్టిన సక్సెస్‌తో శ్రీలీల గుమ్మ వద్దకే బోలెడు ఆఫర్స్ వచ్చి పడ్డాయి. శ్రీలీల సైతం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సూత్రాన్ని ఫాలో అవుతూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ఓకే చేసింది. అయితే ఒకేసారి అన్ని సినిమాలు సెట్స్‌పైకి తీసుకెళ్లడంతో డేట్స్ అడ్జెస్ట్ చేయడం చాలా కష్టమైపోతుందట. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ-గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా నుంచి ఈ బ్యూటీ తప్పుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. దీనిపై క్లారిటీ రావలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి. ఇక ప్రస్తుతం ఈ బ్యూటీ గుంటూరు కారంతో పాటు ఉస్తాద్ భగత్‌సింగ్, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, ఆది కేశవ వంటి సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటితో పాటుగా కన్నడలోనూ రెండు సినిమాలు చేస్తుంది.

## భారీ నిర్మాణ సంస్థతో అల్లు అర్జున్, అట్లీ ప్రాజెక్ట్?




ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గర మోస్ట్ క్రేజీ లైనప్‌ని సెటప్ చేస్తున్న స్టార్ హీరోస్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఒకడు. ఇప్పుడు పుష్పతో ఎనలేని క్రేజ్‌ని సొంతం చేసుకున్న బన్నీ ఇప్పుడు కెరీర్‌లో ఒకో అరుదైన మెట్టు ఎక్కుతూ నెక్స్ట్ లెవెల్ హై ని అందుకుంటున్నాడు. మరి ఇదిలా ఉండగా అల్లు అర్జున్ అయితే రీసెంట్‌గా తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా చేస్తున్నట్టుగా స్ట్రాంగ్ బజ్ వైరల్ అయ్యింది. పైగా సంగీత దర్శకుడు అనిరుద్‌తో కన్వర్జేషన్‌లో కూడా ఇది ఆల్ మోస్ట్ కన్ఫర్మ్ అనేలా కూడా అనిపించింది. అయితే లేటెస్ట్‌గా మరో సాలిడ్ బజ్ అయితే ఈ సెన్సేషనల్ కాంబినేషన్‌పై తమిళ సినీ వర్గాలు నుంచి వినిపిస్తుంది. ఈ చిత్రాన్ని అయితే ప్రముఖ భారీ సంస్థ సన్ పిక్చర్స్ వారు టేకప్ చేయనున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్‌గానే సన్ పిక్చర్స్ నుంచి సెన్సేషనల్ హిట్ జైలర్ పడింది. అలాగే దళపతి విజయ్‌తో కూడా భారీ హిట్స్ ఉన్నాయి. మరి బన్నీ అట్లీ సినిమా విషయంలో మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## విజయ్ ఐస్ బాత్



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పెళ్లి చూపులు సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి అర్జున్ రెడ్డి సినిమాతో స్టార్ హోదా సంపాదించుకున్నాడు. ఇక రీసెంట్‌గా విజయ్ నటించిన ఖుషీ సినిమా సెప్టెంబర్ 01న విడుదలై మంచి విజయం సాధించింది. లైగర్ వంటి అల్ట్రా డిజాస్టర్ తర్వాత ఈ సినిమా రావడంతో ఖుషీకి భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. తొలిరోజు రూ.30 కోట్ల రేంజ్లో కలెక్షన్లు కొల్లగొట్టి విజయ్ బాక్సాఫీస్ స్టామినా ఏంటో మరోసారి నిరూపించాడు. ఈ సినిమా తాజాగా ఓటీటీ కూడా లాక్ చేసుకుంది. ఇక షూటింగ్ బ్రేక్ ఇచ్చి.. వెకేషన్ ఏంజాయ్ చేస్తున్న విజయ్ తాజాగా సోషల్ మీడియాలో ఒక ఫొటో పోస్ట్ చేశాడు. తాజాగా విజయ్ దేవరకొండ తన ట్విట్టర్లో ఐస్ బాత్ టబ్ ఫొటోను పంచుకున్నాడు. సండే మార్నింగ్స్ అంటూ ఐస్ బాత్ టబ్ ఉన్న ఫొటోను ట్విట్టర్లో షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇక విజయ్ జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.

## రాజమౌళి - చరణ్‌లతో కలిసి పని చేస్తా



నాలుగు సార్లు నేషనల్ అవార్డు గెలుచుకున్న నటి కంగనా రనౌత్ ప్రస్తుతం తన కొత్త చిత్రం చంద్రముఖి 2 ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. ఈ క్రమంలో చంద్రముఖి 2 చిత్రాన్ని హైదరాబాద్‌లో ప్రమోట్ చేస్తోంది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో, మీరు ఏ దర్శకుడితో కలిసి పని చేయాలనుకుంటున్నారు ? అని అడిగితే.. కంగనా, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, భారతీయ చలనచిత్రాన్ని ఉన్నత స్థాయిలో ఉంచిన మాస్టర్ స్టోరీ టెల్లర్ రాజమౌళితో కలిసి పని చేయాలని ఉందని కంగనా రనౌత్ చెప్పుకొచ్చింది. అలాగే, ఏ హీరోతో కలిసి నటించాలనుకుంటున్నారు అని అడగగా.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో తాను జోడీ కట్టాలనుకుంటున్నట్లు కంగనా తెలిపింది. ఇటీవల, చరణ్ ఆర్‌ఆర్‌ఆర్‌లో తన అద్భుతమైన నటనతో ఉత్తరాది ప్రేక్షకులలో కూడా మంచి ఇమేజ్ సంపాదించాడు. మరి కంగనా - చరణ్ కలిసి ఓ సినిమా చేస్తారేమో చూడాలి. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ ప్రధాన పాత్రలో నటించారు. చంద్రముఖి చిత్రానికి దర్శకత్వం వహించిన పి.వాసునే ఈ హారర్ కామెడీ చిత్రానికి కూడా దర్శకత్వం వహించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.